# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

సంపుటి:02 సంచిక:57 గురువారం అక్టోబర్ 10, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu , Vijayawada Circulated at AndhraPradesh & Telangana




## 8వ రోజు శ్రీ దుర్గా దేవిగా అమ్మవారి దర్శనం

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో 8వ రోజు అమ్మవారు శ్రీ దుర్గా దేవిగా దర్శనం ఇస్తారు. శ్రీ దుర్గా దేవి అలంకారంలో అమ్మవారు దుర్గతులను నాశనం చేసే శక్తిని భక్తులకు ప్రసాదిస్తుందని నమ్మకం. రురుకుమారుడైన 'దుర్గముడు' అనే రాక్షసున్ని సంహరించింది అష్టమి రోజునే కనుక ఈ రోజును దుర్గాష్టమి అని, దుర్గమున్ని సంహరించిన అవతారం కనుక దేవిని 'దుర్గా' అని పిలుస్తారని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ దుర్గాదేవి ఉగ్ర స్వరూపిణి కనుక ఈ దేవిని శ్రీ లలితా అష్టోత్తరాలు, శ్రీ లలిత సహస్రనామాలతో పూజిస్తారు.

## సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మ అనుగ్రహం



ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:- దసరా శరన్నవరాత్రులు బెజవాడలోని ఇంద్రకీలాద్రిపై 7వ రోజు వైభవంగా సాగుతున్నాయి.. ఇంద్రకీలాద్రి పై కనకదుర్గమ్మ సరస్వతీదేవి అలంకారంలో దర్శనం ఇస్తున్నారు.. మూల నక్షత్రం కావడంతో అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.. రాత్రి నుంచి భారీ సంఖ్యలో ఇంద్రకీలాద్రి కొండ కిందకు చేరుకుంటున్నారు భక్తులు. వేలాదిగా భక్తులు క్యూలైన్లలో అర్ధరాత్రి 2 గంటల నుంచి వస్తున్నారు... హోల్డింగ్ ఏరియాలలో ఉండే భక్తులను విడతల వారీగా క్యూలైన్లలో వదులుతున్నారు పోలీసులు.. అర్ధరాత్రి వరకూ దర్శనం కొనసాగింది.




# ఇదేనా జర్నలిజం

### భక్తుల మనోభావాలు దెబ్బతింటున్న భోదపడటంలేదు... అయ్యవార్లు కూడా ఏమిటమ్మా ఈ దుర్మార్గం అంటుంటే... భక్తులు కూడా భయబ్రాంతులకు

### గురవుతుంటే... ఇన్ని భయంకరాలు జరుగుతుంటే భజన చేయాలా.. ఎందుకింత దుర్లభం... ఏమిటీ దురాఘాతం

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"ఔను నిజం, ఔను నిజంఔను నిజం, నీవన్నది,నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!లేదు సుఖం, లేదు సుఖం,శ్రమ వృథా, చదువు వృథా,మనమంతా బానిసలం,గానుగలం, పీనుగలం!వెనుక దగా, ముందు దగా,కుడి యెడమల దగా, దగా!మనదీ ఒక బతుకేనా?.... వలె, .... వలె!మనదీ ఒక బతుకేనా?సందులలో ....వలె!నిజం సుమీ, నిజం సుమీ,నీవన్నది నిజం సుమీ!బ్రతుకు ఛాయ, చదువు మాయ,లేదు సుఖం, లేదు రసం,చేదు విషం జీవఫలం!జీవఫలం చేదువిషం,చేదు విషం, చేదు విషం!ఔను నిజం, ఔను సుమా,ఔను నిజం నీవన్నది!నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!"అని మహాప్రస్థానం లో శ్రీశ్రీ అన్నదానికి అనుగుణంగా జర్నలిస్టుల జీవితాలు ఉంటున్నాయని అనక తప్పడం లేదు. ఎందుకనగా ప్రస్తుత పరిస్థితుల్లో నాలుగో స్తంభం నవ్వుల పాలు అవుతుండటం చూసి ఆవేదన చెందవలసి వస్తుంది.నాటి పరిస్థతుల్లో నాలుగో స్తంభమంటే మిగిలిన మూడు స్తంభాలు మూలిగేవి. కానీ వర్ధమాన పరిస్థితుల్లో మూడు స్తంభాలు కలిపి మూకుమ్మడి దాడి చేస్తుంటే నాలుగో స్తంభం నలిగిపోతోంది.ఇందుకు గల కారణాలు లేకపోలేదు జర్నలిజం లోకి కొంతమంది యర్నలిస్ట్ లు దూరడం, ఇలా వచ్చిన యర్నలిస్ట్ లు తొత్తులుగా మారడం

మిగతా 2వ పేజీలో



## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో

## రసాయన శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి



2లో



## టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు

2లో



## దుర్గమ్మ ను దర్శించుకున్న పవన్ కల్యాణ్

2లో

## సుపరిపాలన లాభాలను ప్రజలు చూసినందువల్లే బీజేపీకి ఓటేశారు

హర్యానాలో బీజేపీ వరుసగా మూడోసారి గెలవడంపై స్పందించిన చంద్రబాబు
అగ్రనాయకత్వం పని చేసే విధానం వల్ల హర్యానాలో గెలిచిందని వ్యాఖ్య
ఎన్డీయే విజయం శుభసూచకమన్న చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- హర్యానాలో బీజేపీ వరుసగా మూడోసారి గెలుపొందడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. సుపరిపాలన వల్ల వచ్చే లాభాలను ప్రజలు చూశారు కనుకే ఆ రాష్ట్ర ప్రజలు కమలం పార్టీకి మూడోసారి అధికారం ఇచ్చారని వ్యాఖ్యానించారు. బీజేపీ అగ్రనాయకత్వం పని చేసే విధానం వల్ల హర్యానాలో గెలిచారని పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ హ్యాట్రిక్ సాధించడం ఎన్డీయే కూటమికి శుభసూచకమన్నారు. ప్రజలు ప్రధాని మోదీపై నమ్మకం ఉంచారని తెలిపారు.

మిగతా 2లో

# త్వరలోనే నదులను అనుసంధానం చేస్తాం

### -విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న చంద్రబాబు
### -దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత
### -దుర్గ గుడిలో ఈసారి సేవా కమిటీని వేశాం

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:- ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కుటుంబ సమేతంగా విజయవాడ కనకదుర్గమ్మ



అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి జన్మనక్షత్ర



మైన ఈరోజున ఆమెను దర్శించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తిరుమల తర్వాత రెండో అతి పెద్ద దేవాలయం విజయవాడ దుర్గగుడి అని అన్నారు. దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చంద్రబాబు చెప్పారు.

మిగతా 2లో

## విశాఖలో టీసీఎస్ సంస్థ, 10 వేల యువతకు ఉద్యోగాలు

2లో

- మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్



## మీ సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం :పవన్

2లో

ప్రజాభూమి

## హర్యానా ఎన్నికల ఫలితాలు గందరగోళానికి గురి చేస్తున్నాయి :జగన్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

హర్యానా ఎన్నికల ఫలితాలపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేపర్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలను నిర్వహించాలని ఆయన అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. 'మరో ఎన్నికల ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని గందరగోళానికి గురిచేస్తున్నాయి. కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు... హర్యానా ఎన్నికల ఫలితాలు భిన్నంగా లేవు. మనలాంటి ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండటమే కాకుండా అభివృద్ధి చెందేలా చూడాలి. రెండింటినీ సాధించాలంటే ఏకైక మార్గం, పేపర్ బ్యాలెట్‌కి తిరిగి వెళ్లడం.

అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, నార్వే మరియు డెన్మార్క్‌లతో సహా చాలా అభివృద్ధి చెందిన దేశాలు పేపర్ బ్యాలెట్‌ను ఉపయోగిస్తున్నప్పుడు, మనం కూడా పేపర్ బ్యాలెట్ వైపు వెళ్లే సమయం ఇది. పేపర్ బ్యాలెట్ ఓటర్ల విశ్వాసాన్ని పెంచుతుంది. విశ్వాసాన్ని నింపేందుకు చట్టసభ సభ్యులు ముందుకు రావాలి' అని జగన్ అన్నారు.

# ఛీ.. ఛీ... ఇదేనా జర్నలిజం

మొదటిపేజీ తరువాయి

ఇంకొంత మంది తమ స్వార్ధ ఆర్థిక ప్రయోజనాల కోసం జర్నలిజాన్ని తాకట్టు పెట్టడం వలన అనువణున అనేక అవరోధాలు సృష్టించబడుతున్నాయి. దీనికి తోడు సంపుటి సంచికలు కూడా ఏవిధంగా తమ పత్రికల్లో పెట్టాలో తెలియని చీఫ్ ఎడిటర్ లు గా చెలామణి అవుతూ ఆర్భాటమే తప్ప ఇంకొకటి లేని వారు బడనాయకులుగా చెలామణి అవుతూ చేష్టలుడిగిన సమాచార శాఖ, దారి తప్పుతున్న వ్యవస్థలలోని దారిద్ర్యంను బైటికి ఎత్తి చూపలేకపోతుండం కూడా దిగజారుతున్న జర్నలిజంకు కారణంమవుతుంది. ఇలా అంటున్నారు కదా అధికారులు అనుకోవచ్చు. కానీ వ్యవస్థ లో పాతుకుపోయిన అవినీతి అహంకారపు అధికారులు తీరు కూడా అనేక విమర్శలు కు దారితీస్తున్నాయి.ఇలాంటి అధికారుల వలన దుర్గమ్మ కొలువుదీరిన ఇంద్రకీలాద్రిపై ఇన్ని రకాల విమర్శలు వచ్చిపడుతున్నాయి. దసరా పండుగ అనేది హిందువులకు అతి ముఖ్యమైనది.అందులో భాగంగా బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల తీరు భక్తులకు సౌకర్యాలు అమ్మవారి ప్రతిష్ట విశ్వవ్యాప్తం చేయడానికి మీడియా అనేది చాలా కీలకంగా భావించి మీడియావారికి పాసులు ఇవ్వడం జరిగింది.ఇక్కడే అసలు సమస్య మొదలైంది. పాసులిచ్చారు ప్రత్యేక నిబంధనలు పెట్టారు. ఇంత పెద్ద ఉత్సవాలు జరుగుతుంటే పరిమిత సంఖ్య అని ప్రెస్ ను కట్టడి చేశారు.పాసుల కోసం పాకులాడే వారు కొంతమంది ఓహో అహో అన్నారు.సమాచార శాఖ లో తిష్ట వేసిన ఓ అధికారి తన చేతివాటం ప్రదర్శించారు. పాసులు ఇష్టారాజ్యంగా వచ్చాయి. నిబంధనలకు నీళ్లు వదిలారన్న అపవాదు మూట గట్టుకున్నారు.ఉత్సవాలు మొదలైనవి మొదటి రోజు నుంచి ఆరు రోజులు ముగిసిన అక్కడ పోలీసుల తీరుతో ఆందోళన లు ధర్నాలు జరుగుతూనే ఉన్నాయి.

సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ట్రోల్స్ అవుతూనే ఉన్నాయి.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి దుర్గగుడి ఈవో అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేసిందని వివరాలు బైట పెట్టి దేశ వ్యాప్తంగా వైరల్ అయిన అప్పటి ఇప్పటి పాత్రికేయుడు అక్కడి పోలీసుల తీరు ను ఎండగడుతూనే ఉన్నాడు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు లు ఎంత సమన్వయ పరిచిన సమస్య జటిలం అవుతూనే ఉన్నాయి. కొంతమంది అధికారుల తీరు వలన ప్రెస్ రోడ్డెక్కిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకు సమాచార శాఖ లోపం కూడా ఉందని చెప్పాలి. వారు అక్కడే ఉండి పర్యవేక్షణ చేస్తున్న ఎందుకు ఇలా అవుతుందని ఆలోచన చేయాలి. మీడియా వారికి కవరేజ్ లో భాగంగా నలు దిక్కులు తిరగడం సహజం.కానీ ఇక్కడ ఆంక్షలు అనేవి అడ్డంకి రావడం కొంత శోచనీయం.

ఈ పరిస్థితి కేవలం బెజవాడ లోనే పునరావృతం అవుతుండటం ఇంకా భావ దారిద్ర్యం. తిరుమల, శ్రీశైలం,ద్వారక తిరుమల, అన్నవరం సింహాచలం,మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి ల ఉత్సవాలలో ఇలా జరగడం లేదే. కారణం స్థానిక మీడియాకే ప్రాధాన్యత ఇవ్వడం అక్కడి ప్రత్యేకత.ఇక్కడ ఎవరు మీడియా,ఏ మీడియా అంటే సమాధానం అంతు చిక్కని ప్రశ్న. ఇలాంటి పరిస్థితి కారణం మీడియా లోపం సమాచార శాఖ పాపం పోలీసు తప్పిదం వెరసి ఇలాంటి పరిస్థితి ఏర్పడింది.

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:-

ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. సతీమణి నారా భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌తో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలలో విశిష్టమైన అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవి అలంకరణ లో ఉన్న కనక దుర్గ అమ్మవారికి ప్రభుత్వం తరఫున సంప్రదాయంగా పట్టు వస్త్రాలను సమర్పించేందుకుగాను వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు రాజగోపురం వద్ద ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ పరివేష్టం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో అంతరాలయానికి తోడ్కొని వెళ్లారు.

ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను,చిత్ర పటాన్ని అందజేశారు.ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, శాసనసభ్యులు సుజనా చౌదరి, జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, ఆలయ ఈవో కెఎస్ రామారావు, తదితరులు ఉన్నారు.

# దుర్గమ్మ ను దర్శించుకున్న పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:-

దసరా ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. కుమార్తె ఆద్యతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు పండితులు, అధికారులు స్వాగతం పలికారు. సరస్వతీ అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవన్ తో పాటు హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్ అమ్మవారిని దర్శించుకున్నారు.

అంతకుముందు మరో మంత్రి నిమ్మల రామానాయుడు దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. కాగా, తొలుత ఆలయం వద్ద అధికారులు పవన్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఇక జగన్మాత నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమ్రోగుతోంది.

అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. కంపార్ట్మెంట్లలో ఉంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు.

## త్వరలోనే నదులను అనుసంధానం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

దుర్గ గుడిలో ఈసారి ఉత్సవ కమిటీని కాకుండా... సేవా కమిటీని వేశామని తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు 67,931 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. త్వరలోనే నదుల అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఈ పనులన్నీ త్వరలోనే పూర్తికావాలని అమ్మవారిని కోరుకున్నానని చెప్పారు. మరోవైపు, దుర్గమ్మ ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చిన్నరాజగోపురం వద్ద ముఖ్యమంత్రి తలకు అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆ తర్వాత మేళతాళాల మధ్య అమ్మవారికి చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. సరస్వతీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు.

# టీడీపీలో చేరిన మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్ రావు

### ఉండవల్లిలోని సీఎం నివాసంలో టీడీపీలో చేరిన మాజీ ఎంపీలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు

### హాజరైన పలువురు మంత్రులు, టీడీపీ నేతలు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

మాజీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లిలోని ఏపీ సీఎం చంద్రబాబు నివాసంలో ఆయన సమక్షంలోనే టీడీపీ కండువాను కప్పుకున్నారు. వారికి చంద్రబాబు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, టీడీపీ నేతలు ఉన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్న బీదా మస్తాన్ రావు 2019లో వైసీపీలో చేరారు. నాటి వైసీపీ ప్రభుత్వం 2022లో ఆయనను రాజ్యసభకు పంపించింది. మోపిదేవి వెంకటరమణ తొలుత కాంగ్రెస్‌లో ఉన్నారు. 2012లో వైసీపీలో చేరారు. ఇప్పుడు ఇరువురు టీడీపీ జెండా కప్పుకున్నారు.

# సుపరిపాలన లాభాలను ప్రజలు చూసినందువల్లే బీజేపీకి ఓటేశారు

మొదటిపేజీ తరువాయి

అందుకే సుస్థిరత, అభివృద్ధికి అక్కడి ప్రజలు ఓటు వేశారన్నారు. జమ్మూకశ్మీర్‌లో కూడా బీజేపీ బలమైన పార్టీగా ఎదిగిందని తెలిపారు. బీజేపీకి ఇక్కడ ఓటింగ్ శాతం భారీగా పెరిగిందన్నారు. మంచి పనులు చేసే వారిని ప్రజలు ఎక్కడైనా ఆదరిస్తారన్నారు. రానున్న మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎన్డీయేకు మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.జమిలి ఎన్నికలకు దేశమంతా మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందని చంద్రబాబు అన్నారు. సుస్థిర పాలన ఉంటేనే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఏదో ఒక రాష్ట్రంలో ఎప్పుడూ ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. పార్లమెంట్, అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి వస్తే ఆ తర్వాత అభివృద్ధిపై దృష్టి సారించడానికి అవకాశం ఉంటుందన్నారు.

# విశాఖలో టీసీఎస్ సంస్థ, 10 వేల యువతకు ఉద్యోగాలు

### ముంబైలో టాటా సన్స్ చైర్మన్ ఎం. చంద్రశేఖరన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

### ఈవీ, ఎయిరో స్పేస్, స్టీల్, టూరిజం రంగాల్లో పెట్టుబడుల అవకాశాలూ పరిశీలిస్తామన్న టాటా గ్రూప్

### లులూ, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్ తర్వాత ఏపీకి భారీ గిఫ్ట్‌గా టీసీఎస్‌ను తెచ్చిన లోకేశ్

### ఐటీ హబ్‌గా విశాఖ, ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా మారనున్న ఏపీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అందాల విశాఖ సాగరతీరంలో టాటా కన్సల్టెన్సీ సర్వీస్ మణిహారంగా మెరవనుంది. మెరుగైన జీతభత్యాలు అందిస్తూ... 10 వేల ఐటీ ఉద్యోగాలు యువతకు లభించనున్నాయి. యువగళం పాదయాత్రలో యువనేత, మంత్రి నారా లోకేశ్ ఏపీకి ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రప్పించి లక్షలాది మందికి స్థానికంగా ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రయత్నాలు చేసి టాటా గ్రూప్ చైర్మన్, పెద్దలను ఒప్పించి విశాఖకు టీసీఎస్‌ని రప్పించారు. ముంబై మహానగరంలోని టాటా సన్స్ ఆఫీస్ బాంబే హౌస్‌లో టాటా సన్స్ చైర్మన్ ఎం. చంద్రశేఖరన్‌తో నిన్న ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంవో అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రా, టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, విశాఖలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. తమ టీసీఎస్ సెంటర్‌ను విశాఖలో నెలకొల్పుతామని, 10 వేల ఉద్యోగాలు కల్పిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఏపీలో ఈవీ, ఎయిరో స్పేస్, స్టీల్, హోటల్స్, టూరిజం రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలిస్తామని మంత్రి నారా లోకేశ్‌కు టాటా గ్రూప్ తెలిపింది.టీసీఎస్ ఏర్పాటుపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖలో ఏర్పాటు చేసి 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ప్రఖ్యాత కంపెనీలను స్వాగతిస్తోందని తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామికాభివృద్ధిలో ఏపీని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ పెట్టుబడి తొలి అడుగు కానుందని హర్షం వ్యక్తం చేశారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో దూసుకెళ్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. సీఎం ఆదేశాలతో, తాను యువతకి-రాష్ట్ర ప్రజలకి ఇచ్చిన మాట మేరకు మంత్రి నారా లోకేశ్ ప్రఖ్యాత కంపెనీలను రప్పించేందుకు ప్రయత్నాలు చేసి విజయవంతమయ్యారు. లులూ, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్ ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఇప్పుడు లోకేశ్ ఐటీ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్ కానున్న టాటా గ్రూప్‌ని ఒప్పించి... మెప్పించి టీసీఎస్ రప్పించారు. టీసీఎస్ రాకతో ఐటీ హబ్‌గా విశాఖ... ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారనుంది.

# రసాయన శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి

స్టాక్‌హోం: రసాయన శాస్త్ర విభాగంలో 2024 సంవత్సరానికి నోబెల్ బహుమతిని ప్రకటించారు. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకారం.. ఈ సంవత్సరం ముగ్గురికి ఈ గౌరవం లభించింది. ఈ అవార్డులో సగం గణన ప్రోటీన్ రూపకల్పన కోసం డేవిడ్ బేకర్‌కు ఇవ్వనున్నారు. అదనంగా ఇది ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్ కోసం డెమిస్ హస్సాబిస్, జాన్ M. జంపర్‌లకు సంయుక్తంగా అందించబడుతుంది. రసాయనశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి ముగ్గురిని వరించింది. డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ ఎం.జంపర్‌లకు నోబెల్ పురస్కారాన్ని నోబెల్ బృందం ప్రకటించింది. కంప్యూటేషనల్ ప్రొటీన్ డిజైన్‌లపై పరిశోధనలకుగాను డేవిడ్ బేకర్‌కు, ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌పై పరిశోధనలకుగాను వీరు నోబెల్ బహుమతి అందుకోనున్నారు.కాగా, అంతకుముందు మంగళవారం ఫిజిక్స్ విభాగంలో అవార్డును ప్రకటించారు. జాన్ జె. హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ ఇ. హింటన్‌లకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందించాలని నిర్ణయించారు. కృత్రిమ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషీన్ లెర్నింగ్‌ను ప్రారంభించే ప్రాథమిక ఆవిష్కరణలకు ఈ అవార్డును ఇవ్వాలని నిర్ణయించారు. అదే సమయంలో సోమవారం, ఫిజియాలజీ లేదా మెడిసిన్ రంగానికి ఈ గౌరవం పొందిన విజేతల పేర్లను ప్రకటించారు. ఈ ఏడాది అమెరికాకు చెందిన విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రువ్‌కున్‌లు వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. మైక్రో ఆర్ఎన్ఏను కనుగొన్నందుకు ఇద్దరికీ ఈ గౌరవం లభించింది. ఈ ఏడాది కెమిస్ట్రీ నోబెల్‌ను రెండు భాగాలుగా ప్రదానం చేస్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ తెలిపింది. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని, అక్టోబర్ 14న ఆర్థిక శాస్త్ర నోబెల్ బహుమతిని ప్రకటిస్తామని అకాడమీ తెలిపింది.

# రతన్ టాటా ఆరోగ్యం విషమం!

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ మాజీ చైర్మన్ రతన్ టాటా ఆరోగ్యం విషమంగా ఉంది. క్రిటికల్ కండిషన్ లో ఉన్న టాటా... ముంబైలోని ఓ ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులు వెల్లడించారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. 86 ఏళ్ల రతన్ టాటా ఆరోగ్యం గురించి ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గత సోమవారం రతన్ టాటా స్వయంగా స్పందిస్తూ... తన వయసుకు సంబంధించిన కారణాల వల్ల రొటీన్ మెడికల్ చెకప్స్ చేయించుకుంటున్నానని తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండు రోజుల వ్యవధిలోనే ఆయన పరిస్థితి విషమంగా ఉందని వార్తలు వస్తుండటం గమనార్హం.

# మీ సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం

### కాలుష్య నివారణలో భాగస్వాములు కండి పర్యవరణ పరి రక్షణకు సూచనలివ్వండి నిపుణులకు పవన్ కల్యాణ్ పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఏ పనైనా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ముఖ్యమన్నారు. పర్యావరణం బాగుండాలని కోరుకునే వాళ్లలో తానూ ఒకరినని తెలిపారు. పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత కావాలి. అభివృద్ధిలో భాగమయ్యే పరిశ్రమలు భావి తరాలకు చక్కటి పర్యావరణం అందించడం కూడా తమ బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి.. అభివృద్ధి అవసరం అయిన నేటి తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో సాధ్యమైనంతగా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.విజయవాడలోని ఓ హోటల్ లో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎన్జీవోలు, నిపుణులు, ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన వర్క్ షాపును పవన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ''భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేసే అభివృద్ధి సరికాదు. కాలుష్య నియంత్రణ మండలి అనగానే పరిశ్రమలకు వ్యతిరేకం అనే భావన సరికాదు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవడం, అభివృద్ధిపథంలో ముందుకు సాగడం అనేవి రెండూ కీలకమైనవే. దీనికి తగిన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. నిపుణులు దీనిపై దృష్టి పెట్టాలి. విశాఖపట్నంలో కాలుష్యం విషయంలో కాని, ఇతర ప్రాంతాల్లో తీవ్రమవుతున్న కాలుష్యం విషయంలో శాశ్వతమైన పరిష్కారం, అందరూ ఆమోదించేలా విధానం తీసుకురావల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు.

పరిశ్రమల్లో కాలుష్యంతోపాటు ప్రమాదాలు ఈ మధ్య కాలంలో ఎక్కువవుతున్నాయి. వీటి నివారణకు ఓ మార్గం చూపాలి. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతౌల్యం దెబ్బ తినకుండా పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయు కాలుష్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వేగవంతమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం తపిస్తున్న సమయంలో కాలుష్య రహిత పరిశ్రమలు, వాటి విధివిధానాల రూపకల్పనకు నిపుణులు, మేధావులు విలువైన సూచనలు అందించాలి. వారి సూచనలు సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి. పర్యావరణం మేలు గురించి ఎన్జీవోలు చేస్తున్న కృషి అభినందనీయం. వారి సేవలను కాలుష్య నియంత్రణ మండలి ఉపయోగించుకుంటుంది. ఈ వర్కుషాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుంది. ఈ ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణకు అందరూ సమష్టిగా పని చేయాలి'' అన్నారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరి సలహాలు, సూచనలు అవసరమని పేర్కొన్నారు. కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని పవన్ తెలిపారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు సరైన నిర్ణయంతోనే మంచి ఫలితాలు సాధ్యమని పవన్ పేర్కొన్నారు."నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం. మేం చెప్పడానికి కాదు.. వినేందుకే సిద్ధంగా ఉన్నాం. ఒక్కోసారి భవిష్యత్తు ఎలా ఉంటుందా అని భయమేస్తోంది. కాలుష్యం పెరుగుతోంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

ప్రజాభూమి



# భవిష్యత్తులో ఎలాగూ జరుగుతుంది



'నా అభిప్రాయాలు నా పిల్లలపై రుద్దను. అలా చేయడం కూడా సబబు కాదు. ఇప్పుడున్న రోజుల్లో ఎవరి ఆలోచనలు వారికుంటున్నాయి. వాళ్ల కెరీర్ గురించి వాళ్లు ఆలోచించుకునే వాతావరణాన్ని మనం కల్పించాలి. అంతే తప్ప.. ఇది చెయ్.. అది చెయ్.. అంటూ వాళ్ల ఆలోచనలకు అడ్డు చెప్పకూడదు' అంటున్నారు ఎన్టీఆర్. ఆయన కథానాయకుడిగా నటించిన 'దేవర' చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఇటీవల ఎన్టీఆర్ అమెరికా లాస్ ఎంజెలిస్ వెళ్లారు. అక్కడి మీడియా సమావేశంలో తన కుమారుల గురించి, వారి భవిష్యత్ గురించి తారక్ మాట్లాడారు. 'అభయ్, భార్గవ్ ఇద్దరి మధ్య ఎంతో వ్యత్యాసం ఉంది. వయసు పరంగా వాళ్లు చాలా చిన్నపిల్లలు. ప్రస్తుతం చదువుకుంటున్నారు. భవిష్యత్‌లో కూడా వాళ్లను 'సినిమాల్లోకి రండి.. యాక్టింగ్ నేర్చుకోండి..' అని బలవంతపెట్టను. నాకు ప్రేరణ నా తల్లిదండ్రులే. వాళ్లెప్పుడు నన్ను ఆ విధంగా ట్రీట్ చేయలేదు. 'వాడేదో సాధించాలనుకుంటున్నాడు.. చేయనీ..' అని నా మానన నన్ను వదిలేశారు. నేనూ నా పిల్లల విషయంలో అలాగే ఉంటా. అయితే.. నా వృత్తి గురించి నా పిల్లలకు తెలుసు. నన్ను వాళ్లు నటుడిగా చూస్తున్నారు. భవిష్యత్తులో వాళ్ల నాన్నలాగే వాళ్లూ హీరోలం కావాలని కోరుకుంటారు. అది ఎలాగూ జరుగుతుంది.' అంటూ చెప్పుకొచ్చారు తారక్.

# అప్పుడో ఇప్పుడో ఎప్పుడో..



నిఖిల్ హీరోగా, సుధీర్‌వర్మ దర్శకత్వంలో టీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్‌కి 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ఈ ఏడాది దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. నిఖిల్ స్టైలిష్‌గా, రుక్మిణీ వసంత్ గ్లామరస్‌గా.. ఇద్దరూ కలిసి నడుస్తూ ఈ లుక్‌లో కనిపిస్తున్నారు. సుధీర్‌వర్మ, నిఖిల్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన స్వామిరారా, కేశవ చిత్రాలను మించేలా ఈ సినిమా ఉంటుందని, కచ్చితంగా వీరిద్దరికీ ఇది హ్యాట్రిక్ హిట్ అవుతుందని నిర్మాత నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంశ కౌశిక్, హర్ష చెముడు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రిచర్డ్ ప్రసాద్, సంగీతం: కార్తీక్, నేపథ్య సంగీతం: సన్నీ.ఎం.ఆర్, సహనిర్మాతలు: యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రహ్మణ్యం, సమర్పణ: బాపినీడు, నిర్మాణం: ఎస్.వి.సి.సి.ప్రొడక్షన్స్.

# అల్ట్రా మోడ్రన్ యాక్షన్ థ్రిల్లర్



జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో 'కిల్లర్' పేరుతో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందనుంది. పూర్వాజ్ స్వీయ దర్శకత్వంలో ప్రజయ్ కామత్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఆదివారం ఈ చిత్రం టైటిల్‌తో పాటు మోషన్ పోస్టర్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. పవర్‌ఫుల్ లేడీ, గన్, చెస్ కాయిన్స్‌తో అల్ట్రా మోడ్రన్‌గా ఈ పోస్టర్‌ని మేకర్స్ డిజైన్ చేశారు. దర్శక, నిర్మాత పూర్వాజ్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కూడా కనిపించనున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, నిర్మాణం: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ఆర్.

# మూడో పార్ట్‌లో ముగ్గురుగా?



కంగనా రనౌత్ కెరీర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన సినిమా 'తను వెడ్స్ మను'. కథానాయికగా కంగనాకు స్టార్ స్టేటస్‌ని కట్టబెట్టిన సినిమా ఇదే. ఇందులో కంగనా, మాధవన్‌ల నటనను ఎవరూ మరిచిపోలేరు. ఆనంద్ ఎల్.రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి నేటికీ ఫ్యాన్స్ ఉన్నారు. ఈ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' కూడా మంచి హిట్ అయిన విషయం తెలిసిందే. త్వరలో 'తను వెడ్స్ మను' మూడో పార్ట్ రానున్నట్లు బీటౌన్‌లో వార్తలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో.. ఆ వార్తలు నిజమేననీ, పార్ట్ 3కి సన్నాహాలు జరుగుతున్నాయని దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ సినిమా విషయంలో ఆసక్తిని రేకెత్తిస్తున్న మరో విషయం ఏంటంటే.. ఈ మూడో పార్ట్‌లో కంగనా ఏకంగా త్రిపాత్రాభినయం చేస్తున్నదట. మూడు భిన్నమైన పాత్రల్లో ఆమె కనిపించనున్నట్లు బాలీవుడ్ మీడియా కోడై కూస్తున్నది. ఇది కంగనా అభిమానులకు నిజంగా శుభవార్తే.

# అనుభూతినిచ్చిన సినిమా



''విశ్వం' సినిమాలో అన్నీ వైవిధ్యంగా ఉంటాయి. ముఖ్యంగా నా పాత్ర కొత్తగా ఉంటుంది. ఛాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర చేశాను. శ్రీనువైట్ల డైరెక్షన్ డిఫరెంట్‌గా ఉంటుంది. నా పాత్రని చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారాయన. ఆయన డెడికేషన్‌కి ఎవరైనా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ సినిమాలో చాలా పాత్రలుంటాయి. అందరినీ మోటివేట్ చేయడమంటే సామాన్యమైన విషయం కాదు. శ్రీనువైట్ల వల్లే ఈ సినిమాలో బాగా నటించగలిగాను. ముఖ్యంగా ట్రైన్ ఎపిసోడ్ సినిమాలో హైలైట్‌గా ఉంటుంది.' అని కథానాయిక కావ్య థాపర్ అన్నారు. గోపీచంద్ సరసన ఆమె నటించిన చిత్రం 'విశ్వం'. శ్రీనువైట్ల దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయా స్టూడియోస్ కలిసి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా కావ్య ఆదివారం విలేకరులతో ముచ్చటించింది. 'ముందుగా ఈ సినిమాను చిత్రాలయా బ్యానర్ స్టార్ట్ చేసింది. ఆ తర్వాత ప్రతిష్ఠాత్మక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భాగం అయ్యింది. దాంతో సినిమా రేంజ్ పెరిగింది. నిర్మాణ విలువలు చాలా హైప్‌లో ఉంటాయి. రేపు థియేటర్‌లో మీరే చూస్తారు.' అని తెలిపింది కావ్య థాపర్. 'గోపీచంద్ చాలా కామ్ గోయింగ్. సెట్‌లో తన పనేదో తాను చేసుకుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. సాంకేతికంగా కూడా ఈ సినిమా ఉన్నతంగా ఉంటుంది. హిమాచల్, మనాలి వంటి ప్రాంతాల్లో వర్క్ చేయడం చాలా కష్టం. యూనిట్ సహకారంతో అక్కడి షూటింగ్ పూర్తి చేయగలిగాం. నటిగా నాకు గొప్ప అనుభూతి కలిగించిన సినిమా 'విశ్వం' ' అని కావ్యాథాపర్ చెప్పారు.

# సెలబ్రిటీ ట్విస్ట్ అందరికీ నచ్చింది




'మా మనవడు పరుచూరి సుదర్శన్ కథానాయకుడిగా వచ్చిన 'మిస్టర్ సెలబ్రిటీ' సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. సెలబ్రిటీలపై పుకార్లు, వాటి పర్యవసానాలపై కథను అల్లుకొని దర్శకుడు రవికిశోర్ సినిమాను అద్భుతంగా తీశాడు. ట్విస్ట్ కూడా అందరికీ నచ్చింది. కొత్త కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుంది. చూడనివారుంటే చూడండి.' అని ప్రఖ్యాత రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మనవడు పరుచూరి సుదర్శన్ హీరోగా పరిచయం అయిన చిత్రం 'మిస్టర్ సెలబ్రిటీ'. రవికిశోర్ దర్శకుడు. చిన్న రెడ్డయ్య, ఎన్.పాండురంగారావు నిర్మాతలు. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ చిత్రయూనిట్‌కి అభినందనలు అందించారు. కథను నమ్మి చేసిన సినిమా ఇదని, నటుడిగా సుదర్శన్‌కి మంచి గుర్తింపు రావడం ఆనందంగా ఉందని, వరలక్ష్మీ శరత్‌కుమార్ పాత్ర సినిమాకు ప్రధాన బలమని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాత పాండురంగారావు కూడా మాట్లాడారు.

# భారతీయ జెండా ఓ ఖడ్గం



శ్రీకాంత్, రవితేజ, ప్రకాశ్‌రాజ్ ప్రధానపాత్రధారులుగా కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన 'ఖడ్గం' చిత్రం ఎంతటి విజయాన్ని సాధించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. 22 ఏండ్ల క్రితం విడుదలైన ఈ చిత్రానికి నేటికీ అభిమానులున్నారు. త్వరలో ఈ సినిమా మళ్లీ రీరిలీజ్‌కి ముస్తాబవుతున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. భారతీయ జెండా ఒక 'ఖడ్గం' అనే ఉద్దేశంతో ఈ సినిమాకు ఆ పేరు పెట్టామని, అనాడు ఈ సినిమాకు అన్ని విధాలా సహకరించిన నిర్మాత మధుమురళికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కృష్ణవంశీ అన్నారు. దేశభక్తి నేపథ్య చిత్రాలన్నింటిలో 'ఖడ్గం' గొప్ప సినిమాఅనీ, తన జీవితంలో మరిచిపోలేని సినిమా ఇదని హీరో శ్రీకాంత్ చెప్పారు. ఇంకా ఇందులో కీలక పాత్రలు పోషించిన శివాజీరాజా, షఫీ కూడా మాట్లాడారు.

# షూటింగ్‌కి ముందే హీటెక్కిస్తున్న స్పిరిట్





ప్రభాస్ 'స్పిరిట్' సినిమా షూటింగ్ ఇప్పటివరకూ మొదలుకాలేదు. కానీ సినిమాపై వస్తున్న వార్తలు మాత్రం అభిమానులకే కాక, సగటు ప్రేక్షకులకు కూడా హీట్ పుట్టిస్తున్నాయి. ఇప్పటికే 'స్పిరిట్'లో సైఫ్‌అలీఖాన్, కరీనాకపూర్ నటిస్తున్నారనీ, ఈ భార్యభర్తలిద్దరూ ఇందులో నెగిటీవ్ షేడ్స్ ఉన్న పాత్రలు పోషిస్తున్నారని వార్తలు వచ్చాయి. వాటిని నిజం చేస్తూ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే ఈ జంటను కలిశారు. వారికి కథ, పాత్రలు కూడా వివరించినట్టు బీటౌన్ సమాచారం. ఇదిలా వుంటే.. ఇప్పుడు ఏకంగా మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఈ సినిమాలో భాగం కానున్నారన్న వార్త అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నది. అయితే.. ఇప్పటివరకూ వీటిపై అధికారిక ప్రకటనలు మాత్రం రాలేదు. వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది. సందీప్‌రెడ్డి వంగా మార్క్ యాక్షన్ సీన్స్, వైల్డ్ ఎలిమెంట్స్‌తో హాలీవుడ్ స్థాయిలో 'స్పిరిట్' తెరకెక్కనున్నదనీ, దాదాపు 400కోట్ల నిర్మాణ వ్యయంతో సందీప్ ఈ సినిమాను నిర్మించనున్నారని సమాచారం. టి.సిరీస్, భద్రకాళి పిక్చర్స్ కలిసి నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు.



# దేవకీనందనుడి ఆగమనం

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా రూపొందుతోన్న యాక్షన్ ఎంటర్టైనర్ 'దేవకీ నందన వాసుదేవ'. అర్జున్ జంధ్యాల దర్శకుడు. సోమినేని బాలకృష్ణ నిర్మాత. నవంబర్ 14న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ని, టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ కథలో సోల్ చాలా డెప్త్‌గా ఉంటుందని, దర్శకుడు అర్జున్ జంధ్యాల సినిమాను అద్భుతంగా తీశారని, కథానాయిక మానస వారణాసి ఛాలెంజింగ్ రోల్ చేసిందని, కచ్చితంగా హిట్ సినిమా అవుతుందని హీరో అశోక్ గల్లా నమ్మకం వెలిబుచ్చారు. 'మేం కొత్తవాళ్లమే అయినా మంచి అవుట్‌పుట్‌తో వస్తున్నాం. మా సినిమా రిలీజ్ టైమ్‌లోనే మట్కా, కంగువా సినిమాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. అయినా సరే.. మా సినిమా మాదే. కంటెంట్‌ని నమ్మి చేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం. ప్రశాంత్ వర్మ కథ, సాయిమాధవ్ బుర్రా పదునైన సంభాషణలు, భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బాణీలు ఈ సినిమాకు హైలైట్ కానున్నాయి. మా హీరో అశోక్ గల్లాని హీరోగా మరోస్థాయిలో నిలబెట్టే సినిమా ఇది' అని నిర్మాత బాలకృష్ణ చెప్పారు. కృష్ణుడి నేపథ్యంలో కథ నడుస్తుందని, కథలో చక్కని డివోషనల్ టచ్ ఉంటుందని, ఆరంభం నుంచి ముగింపు వరకూ ప్రతి పాత్రా హైలైట్ అయ్యే సినిమా ఇదని దర్శకుడు తెలిపారు. ఇంకా కథానాయిక మానస వారణాసి కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్, సమర్పణ: నల్లపనేని యామిని, నిర్మాణం: లలితాంబిక ప్రొడక్షన్స్.



# మిస్టర్ ఇడియట్ సెలబ్రేషన్స్

అగ్రహీరో రవితేజ తమ్ముడి తనయుడు మాధవ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'మిస్టర్ ఇడియట్'. సిమ్రాన్ శర్మ కథానాయిక. గౌరీ రోణంకి దర్శకత్వంలో జె.జె.ఆర్.రవిచంద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబర్‌లో సినిమా థియేట్రికల్ రిలీజ్ కానుంది. ప్రమోషన్‌లో భాగంగా విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా రీసెంట్‌గా విడుదల చేసిన 'కాంతారా కాంతారా..' సాంగ్, ట్రైలర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ని ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజ్‌లో జరిపారు. తమ ఆనందాన్ని కళాశాల విద్యార్థులతో చిత్ర టీమ్ షేర్ చేసుకున్నారు. ఇదే కాలేజ్‌లో ఈ సినిమా షూటింగ్ జరిపామనీ, ఆ క్షణాలు తన జీవితంలో మరిచిపోలేనివని హీరో మాధవ్ అన్నారు. షూటింగ్ టైమ్‌లో మీరంతా ఎంతో సహకరించారనీ, సినిమా మీకందరికీ నచ్చుతుందనీ డైరెక్టర్ గౌరీ రోణంకి నమ్మకం వెలిబుచ్చారు. టీమ్ అంతా ప్రాణంపెట్టి పనిచేశారని, హీరో మాధవ్ భవిష్యత్‌లో పెద్ద స్టార్ అవుతాడని నిర్మాత జె.జె.ఆర్.రవిచంద్ నమ్మకం వ్యక్తం చేశారు. ఇంకా కథానాయిక సిమ్రాన్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్, రంగస్థలం మహేశ్ కూడా మాట్లాడారు.

# మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా..



దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాలభామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. 'నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడానికి కుల మతాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీకారం లభించింది. ఏనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. 'జవాన్'తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన 'భామాకలాపం 2'కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.

ప్రజాభూమి
పశ్చిమగోదావరి/ఏలూరు

# వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి, అధిక దిగుబడులను పొందాలని మండల వ్యవసాయా ధికారి డి.ముత్యాలరావు సూచించారు. మండలం లోని జైనవారి గూడెం, విప్పల పాడులలో బుధవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో వరి పంటలో తెగుళ్ల ఆశించినట్లు గుర్తించినట్లు చెప్పారు ముఖ్యంగా వరి పంటలో అగ్గి తెగులు ఉన్నట్లు వివరించారు. అనంతరం స్థానిక రైతు సేవ కేంద్రంలో రైతులతో సమావేశము నిర్వహించి, ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాల రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణం వలన వరి పంటలో తెగుళ్ల ఆశించటం జరుగుతుందని, రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని లేనియెడల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. పరిస్థితులు దృష్ట్యా వరి పంటలో ముఖ్యంగా నత్రజని ఎరువులు తగ్గించాలని, పోటాష్ ఎరువులు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు వరి పంట పొలాలను పరిశీలించాలని, అవసరం మేరకు , సూచించిన మోతాదు మేరకు రసాయనిక పురుగు మందులు గాని ఎరువులు గాని వినియోగించాలని తెలిపారు. తెగులు ఉధృతి ఎక్కువ అయినప్పుడు మాత్రమే రసాయనిక తెగులు మందులు పిచికారి చెయ్యాలని తెలిపారు. వరి పంటలో అగ్గి తెగులు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, దాని నివారణకు ఒక ఎకరానికి 120 గ్రాములు ట్రై సైక్లో జోల్ మందును కలిపి పంట బాగా తడిచేటట్లు పంట చేను గట్టు చుట్టూ కూడా మందు పిచికారి చేయటం వలన అగ్గి తెగులు ఉధృతిని అరికట్టవచ్చని చెప్పారు . ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులు బిందు మరియు తుంపర సేద్య పరికరాలు అడుగుతున్నారని , దీని కోసం రైతులు రైతు సేవ కేంద్రం నందు దరఖాస్తు చేసుకోవలసినదిగా వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనవారిగూడెం సర్పంచ్ తాటి సీత,గ్రామ వ్యవసాయ సహాయకులు, పోలవరం మార్కెట్ కమిటీ సూపర్వైజర్, ప్రకృతి సేద్య సిబ్బంది, గ్రామ రైతులు కోవాసి రాముడు, ఏనుగుల శ్రీనివాస్, వూడా నాగరాజు, తెల్లం దుర్గారావు, తాటి ముక్కయ్య,తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి దేవిగా పూజలు అందుకుంటున్న అమ్మవారు

ప్రజాభూమి, వేలేరుపాడు





దేవీ నవరాత్రులలో ఏడవ రోజు బుధవారం శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు. మండల కేంద్రమైన వేలేరుపాడు, రుద్రంకోట, భూదేవిపేట తదితర గ్రామాలలో కొలువుదీరిన అమ్మవార్లకు యావన్మంది భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించుకున్నారు. సరస్వతి దేవి అవతారంని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం భక్త కమిటీల ఆధ్వర్యంలో పంపిణీ చేసిన ఫలహారాలలో యావన్మంది భక్తులు స్వీకరించారు.

**కోలాహలంగా బతకమ్మ సంబరాలు.**

మండలంలోని దరిదాపు అన్ని గ్రామాలలో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళలు చిన్నారులు ఉదయం నుంచే పూల సేకరణ ప్రారంభిస్తున్నారు. ఇదేవిధంగా సాయంత్రం ప్రతి ఇంటి నుంచి బతకమ్మ సంబరాలలో విరివిగా పాల్గొని ఆటపాటలతో అలరిస్తున్నారు. ఈ సంబరాల కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని భక్తులంతా అర్ధరాత్రి వరకు తిలకంచటం జరుగుతుంది.

# మండలానికి మంచి పేరు తీసుకుని రావాలి - ఎంపీడీవో వెంకటలక్ష్మి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండల పరిషత్ కు మంచి పేరు తీసుకుని రావాలని ఎనర్జీ సిబ్బందిని ఎంపీడీవో వెంకటలక్ష్మి కోరారు. జీలుగుమిల్లి మండలం మండల పరిషత్ అభివృద్ధి అది కారిగా కే వెంకటలక్ష్మి విధులులో జాయిన్ అయ్యి నా ఉపాధి హామీ సిబ్బంది మర్యాద పూర్వకంగా వెల్కమ్ చెబుతు ఫ్లవర్ బొకే ఇచ్చి సాలవా తో సాధనంగా ఆహ్వానించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలానికి మంచి పేరు తేవాలి ఉపాధి హామీ పనులు ప్రతి పంచాయతీ లో జరగాలి గవర్నమెంట్ ఇచ్చే ఆదేశాలమేరకు అందరూ పని చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ ఏపీఓ జాన్ వేస్లీ,టీఏస్ బీవీవి సత్య నారాయణ, బి దుర్గ రావు బిఎప్ టి జె వెంకన్నబాబు మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# విద్యా దానకరీ...సరస్వతీ నమోస్తుతే. ..

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



విద్యా దానకరీ... సరస్వతీ నమోస్తుతే అంటూ చిన్నారులు తన విద్యాభివృద్ధి కోసం ఆ చదువులమ్మను భక్తి శ్రద్ధలతో అర్చించారు. స్థానిక త్రిశక్తి పీఠంలో దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారు బుధవారం మూలా నక్షత్రంలో శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు అర్చకత్వంలో బేతా ధనరాజు, దివ్య దంపతులు అమ్మవారికి నూతన వస్త్ర బహూకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలా నక్షత్రం సరస్వతీ పూజ సందర్భంగా ఆలయంలో పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసాలు, సరస్వతి పూజలు జరిపించుకున్నారు. మహిళా భక్తులు ఉదయం సాయంత్రం లలితా సహస్రనామ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ, ఆధ్యాత్మిక గీతాలాపనలు చేశారు . భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళలు ఉదయం సాయంత్రం కుంకుమ పూజలు జరిపించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కరాటం రాజగోపాల్ బాబు, జనగం రాధాకృష్ణ, నూకల కాంతినాథ్, మాటూరి ముసలయ్య, బేతా సతీష్, తదితరులు పర్యవేక్షించారు.

# గిరిజనులు, నిర్వాసిత గిరిజనుల మధ్య భూ వివాదాలను పరిష్కరించాలి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

స్థానిక గిరిజనులు, నిర్వాసిత గిరిజనుల మధ్య నెలకొన్న భూవివాదాలను వెంటనే పరిష్కరించాలని గిరిజన సంఘం నాయకురాలు చోడెం దుర్గ కోరారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో బుధవారం సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం తెల్లం మునేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో దుర్గ మాట్లాడుతూ ఏజెన్సీలో భూ సమస్యల వల్ల గిరిజనులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం భూములను కొనుగోలు చేసినప్పుడు భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించలేదని, భూముల సర్వేను కూడా సరిగా చేయలేదని ఆరోపించారు. ఈ కారణంగానే పలు సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అన్నారు. ఏ డబ్ల్యు డి , వన్ బై సెవెంటీ భూములు, 30



నుండి 40 సంవత్సరాల పైబడి గిరిజనులు సాగు చేస్తున్న భూములను కూడా వన్నాఫ్ సెవెంటీ గిరిజన చట్టాలకు విరుద్ధంగా గత ప్రభుత్వాలు కొనుగోలు చేసి, అమాయకులైన నిర్వాసిత గిరిజనులకు కట్టబెట్టారని దుర్గ మండిపడ్డారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో గిరిజనులు నిర్వాసిత గిరిజనుల మధ్య భూ వివాదాలు జరుగుతున్నాయని, వీటిపై ప్రభుత్వాలు వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని మోసం చేసి ఏడబ్ల్యుడి, వన్ ఆఫ్ సెవెంటీ, గయ్యాల భూములను ప్యాకేజీ లో పెట్టి సొమ్ము చేసుకున్న గిరిజనేతరుల వద్ద నుండి సొమ్మును రికవరీ చేసి, గిరిజనులకు న్యాయం చేయాలని అన్నారు. నిర్వాసితుల కాలనీల వద్ద మౌలిక వసతులు లేక పలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే నిర్వాసితుల కాలనీలలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మడకం గంగరాజు, బుద్ధుల ముత్యాలమ్మ , పద్దం దుర్గారావు, తెల్లం సాయి, ధనలక్ష్మి,తదితర గిరిజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వెలిసిన అరుదైన మొక్క

ప్రజాభూమి, వి.ఆర్.పురం





మండల పరిధి ఉమ్మడివరం గ్రామం వద్ద సమీప ప్రాంతంలో అరుదైన బ్రహ్మ కమలం మొక్క లాంటి మొక్క ఒకటి ఆరో తారీకు పడిన వర్షానికి వెలిసింది. వెలిసిన ఆ మొక్క పుట్టగొడుగు జాతికి సంబంధించినది అని, చూడటానికి బ్రహ్మ కమలం మాదిరిగా ఉన్నదని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మొక్కను తిలకించేందుకు తండోపతండాలుగా వస్తున్నారు, ఇంకొందరు ఆ మొక్కకు పూజలు కూడా చేస్తున్నారు. ఈ విధమైన మొక్కను ఈ ప్రాంతంలో ఎప్పుడూ చూడలేదని, స్థానిక గిరిజనులు చెబుతున్నారు, ఈ అరుదైన మొక్క మాప్రంతంలో వెలవటం మాకు చాలా శుభకరమని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని తేజాన్ని కలిగిస్తాయి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు దృష్టి పెట్టాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తాయని ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగు మండలాల క్రీడోత్సవాలను మండల పరిధి కుంజవారిగూడెం గ్రామం వద్ద బుధవారం ఎంపీపీ కారం లక్ష్మి ఆమె చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ మారయ్య, సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, గ్రామ యూత్ కమిటీ కుంజ చంద్రావు, గుంజ రమేష్, క్రీడాకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీటీసీ అజ్జమ్మ, మాజీ సర్పంచ్ జల్లి తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అక్షరాభ్యాసం

## శ్రీసరస్వతి దేవి పూజలో వందమంది విద్యార్థులతో అక్షరాభ్యాసం.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో 15 వార్డు మోహన్ నగర్ లో శ్రీ శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారు ఈరోజు సరస్వతి దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదుర్గాదేవి అమ్మవారు ఆలయం ప్రాంగణంలో బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా వందమంది విద్యార్థు లు అక్షరాభ్యాసం నిర్వహించారు స్వయంగా శ్రీదుర్గాదేవి అమ్మవారు ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల చిన్నారి తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# పిఠాపురం తాసిల్దార్ కి వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మద్యం మాదక ద్రవ్యాలు పూర్తిగా నియంత్రించాలని ఈరోజు పిఠాపురం తహసిల్దార్ అధికారి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిం పిఠాపురం మహా పుణ్యక్షేత్రమైన కాశీగా ప్రసిద్ధిగాంచిన పిఠాపురం గా చరిత్రలో ఉన్నది మేము ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నాం పూర్తిగా మద్యపానం నిషేధించండి గుడుల దగ్గర బడులు దగ్గర రద్దీ ప్రాంతాల్లో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మకాలు ప్రభుత్వ షాపులు పర్మిషన్ ఇవ్వకూడదు అని ప్రజా సంఘాలన్నీ డిమాండ్ చేస్తున్నముమద్యపాన వ్యతిరేక పోరాట సమితి డాక్టర ఎన్ ఎన్ సూర్యనారాయణ మద్యపానం ప్రచార నాయకులుజిల్లా అధ్యక్షుడు వేమగిరి తలుపులియ్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యను ఇవ్వండి నాణ్యమైన వైద్యం ఇవ్వండి నాణ్యమైన మద్యం వద్దని డిమాండ్ చేస్తున్నాం మద్యం 99 రూపాయలకి చవకగా ఇస్తున్నామని ప్రభుత్వ%శీ% గొప్పగా ఊదరగొడుతుంది మద్యం మాదక ద్రవ్యాల వల్ల ప్రజలకు నష్టం లేదని ప్రభుత్వాలు ఆనిపిస్తే సీఎం గారి పేరు నారా లోకేష్ గారి పేరు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ గారి పేరు పెట్టి మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము యువతను రక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉన్నప్పటికీ మద్యం మాద ద్రవ్యాలు విచ్చలవిడిగా అమ్మించి యువతను నాశనం పోయేటువంటి మార్గానికి వెళ్లకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము యువతను కాపాడవలసినటువంటి పాలకులే మద్యానికి అమ్మకాలకి టెండర్లు వేసి మద్యాన్ని ఆదాయవనరుగా చూడడం చాలా దురదృష్టకరమని భారత రాజ్యాంగం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడమని నాయకులకు రాజ్యాంగం తెలియజేస్తుంది కానీ ప్రభుత్వాలు విచ్చలవిడిగా ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసేటటువంటి మద్యం మాదక ద్రవ్యాలను పూర్తిగా నిషేధించాలని మద్యపాన వ్యతిరేక పోరాట నాయకుల తరఫున మేము డిమాండ్ చేస్తున్నాం

# జగ్గంపేట మండలంలో పలు పనులపై పరిశీలన చేసిన కేంద్ర బృందం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం నందు నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సందర్శించడం జరిగింది జగ్గంపేట మండలంలో మూడు గ్రామాల్లో అనగా కాండ్రేగుల,రామవరం,మామిడాడ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న పనులు పనితీరును పరిశీలించడమైనది అందులో భాగంగా ఉపాధి హామీ, హౌసింగ్, పెన్షన్స్,డిఆర్ డి ఎ పనులు పరిశీలించడం అయినది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద అధికారులు
పేర్లు 1.టి.వి.తిలకన్ 2.పీ.ఆర్.సాల్మన్ బృందంతో జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులుసర్పంచులు పాల్గొనడం జరిగింది.

# బుట్టాయగూడెం గంగానమ్మ ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

బుట్టాయగూడెం శ్రీ గంగానమ్మ ఆలయం వద్ద దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అఖండ అన్న సమారాధన నిర్వహించారు. దసరా మహోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక బృందం అనిపెద్ది రామకృష్ణ శర్మ, అనిపెద్ది సందీప్ శర్మ, గంగాధర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి నూతన వస్త్ర బహుకరణ, పుష్పాలం కరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, కుంకుమ పూజలు జరిపించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కలగర విగ్నేశ్వర రావు ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ, అఖండ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# లెవెన్ కె.వి నుండి నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభం



ప్రజా భూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం వంకావారి గూడెం గ్రామం నుండి బర్రింకలపాడు గ్రామం నందు గల ఏపీఆర్ కళాశాల వరకు మరియు మధ్య బర్రింకలపాడు గ్రామానికి 11కేవి 24 గంటల కరెంటు ను 25 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగింది నీ పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారుఆర్డీఎస్ స్కీమ్ ద్వారా బర్రింకలపాడు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ వద్ద పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా 24 గంటల కరెంటు లైన్ ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి ఈ రాధాకృష్ణ , ఏ డి ఈ రాజ్ కుమార్ , జేఈఈ గోలు నాయక్, కన్స్ట్రక్షన్ ఏడీఈ మధు , ఏ ఈ ఈ శ్రీనివాసరావు, ఎస్ ఎల్ ఐ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ సునీల్, జూనియర్ లైన్మెన్ వెంకటేశ్వర్లు ఏ ఎల్ ఎం వెంకటేశ్వర్లు మరియు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పైన రైతులు అవగాహన కలిగి ఉండాలి

ప్రజాభూమి, కామవరపుకోట

ప్రకృతి వ్యవసాయం పైన రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాష అన్నారు.పొలం పిలుస్తుంది కార్యక్రమం తడికలపూడి మరియు కేఎస్ రామవరం గ్రామం నందు నిర్వహించారు. కేఎస్ కే ఎస్ రామవరం కి జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా పాల్గొన్నారు. వెటర్నరీ అధికారి ఆదిత్యమండల వ్యవసాయ అధికారి సి పవన్ కుమార్ మరియు రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు .జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి రైతులు అవగాహన పెంచుకోవాలని ,మొక్కజొన్న పండించే రైతులకి మంచి ధర ఉంటుందన, రైతు వివిధ రకాల పంటలు పాడి నీ నమ్ముకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు ధాన్యం కొనుగోలు కేంద్రం సమయంలో రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై రైతులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు



ప్రజాభూమి
కాకినాడ

## దిబ్బలపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయితీ, దిబ్బలపాలెంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని బుధవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆవిష్కరణ చేసారు . ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం టౌన్, రూరల్ ఎన్డీయే కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ ఏ బాధ్యత అప్పజెప్పిన కష్టపడి పని చేస్తా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్నికల పరిశీలకులు రామ్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల ముఖ్య సమావేశం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. జిల్లా నాయకులతో కలిసి ఈ సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి బాధ్యతలు అప్పగించిన కష్టపడి పని చేస్తాను అని తెలిపారు , ఎమ్మెల్సీ అభ్యర్థి ఘన విజయం ఖాయం అయినప్పటికీ, ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, శక్తివంచన లేకుండా అభ్యర్థి విజయం నకు శ్రమిస్తాము అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో రాజకీయ కురువృద్ధులు యనమల రామకృష్ణుడు చిక్కాల రామచంద్రరావు తదితర జిల్లా ఎన్ డి ఎ నాయకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు...

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కండి

### పట్టభద్రుల ఓటర్ల నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పట్టభద్రులను ఓ టర్లుగా నమోదు చేసి ఉమ్మడి పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కూటమి నాయకులందరూ పాల్గొన్నారు.

## చండీయాగం లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బలమ్మ ఆలయం లో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ లక్ష్మీ దుర్గ దంపతులు చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వసంత్ దంపతులను ఆశీర్వదించి గుబ్బలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి, జగ్గంపేట మండలాలు టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలకుర్తి ఆదినారాయణ, గండేపల్లి తెలుగు యువత అధ్యక్షులు కుంచె రామకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, గోరిజాల వెంకన్న దొర, కానుకొలను సతీష్, ఉండవల్లి బుల్లి రాజు, గద్దె అబ్బన్న, వాలిన బూసి బాబు పాల్గొన్నారు.

## మురారి గ్రామంలో వైభవంగా చండీయాగం.

ప్రజా భూమిగండేపల్లి



గండేపల్లి మండలం మురారి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, లక్ష్మీ శ్రీ దుర్గ దంపతులు గ్రామదేవత గుబ్బలమ్మ తల్లి ఆలయంలో చండీయాగం వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు మరియు ముత్తయిదువులతో గ్రామమంతా ఊరేగి అమ్మవారి కోవెల చేరుకున్నారు. అనంతరం అక్కడ వేదమంత్రాలతో పురోహితులు ఆహ్వానం పలికారు. వేదమంత్రాలతో చండీయాగాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని చూడటానికి గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాలైన గండేపల్లి, మల్లేపల్లి, ఎర్ర్రి రాజాపురాని కి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆయన భార్య లక్ష్మీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొని వసంత దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు గద్దె అబ్బన్న, టిడిపి నాయకులు, మరి కొంతమంది ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

## పతకాల వీరుడు ప్రకాశరావు కుఘన సత్కారం

ప్రజా భూమి తుని



మన దేశం తరఫున భారతదేశంలో ఆడి ఇంటర్నేషనల్ లో పసిడి పథకం సాధించినశ్రీ మలపర్తి ప్రకాష్ రావును, కోచ్. పి రత్నాకర్ రావు గారిని ఘనంగా సత్కరించి వారి యొక్క సేవలను వారి యొక్క విజయాలను కొనియాడడం జరిగింది. తుని అలియన్స్ క్లబ్ అధ్యక్షులు కోరుకొండ సత్యనారాయణ కార్యదర్శి వి ఎస్ఆర్ ఆంజనేయ ప్రసాదు గౌరవ అధ్యక్షులు కే.భీమరాజు కోశాధికారి శ్రీ డి. నూకయ్య శెట్టి,గౌరవ సభ్యులు కూసుమంచి సత్యనారాయణ, మూర్తి, కే రామం,నెల్లిపూడి రాజబాబు, జీ.వీ.స్వామి, కిషోర్, రామచంద్రరావు, ఇతర అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు

## యనమల పాలనలో అక్రమాలకు చోటేలేదు.. పోలీసులకు బాస్ ఆదేశాలు

### గణపతి నగర్లో పట్టుబడ్డ అక్రమ మద్యం

ప్రజా భూమి తుని





తప్పు ఎవరు చేసినా తప్పే.మద్యం మాఫియా.. అసాంఘిక శక్తులు చేతులు కలిపి తుని పట్టణాన్ని అడ్డాగా మార్చేసే ఘనాపాటీలు తమను ప్రశ్నించే వారెవరని తెగ పేట్రేగి పోతున్నారు.అయితే అవినీతి అక్రమాలకు చోటివ్వని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పోలీసు యంత్రాంగాన్నికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో అక్రమార్కుల పై పోలీసులు దూకుడు పెంచారు.అధికారం మనదేరా అడ్డుగోడలు సంపాదనకు వెనకాడకు సుమా అంటూ కొంతమంది తామే బడానాయకులమని చెప్పుకునే ప్రబుద్ధులు అండదండలతో మాఫియా చీకటి వ్యాపారాలకు వెనకాడడం లేదు.,ఇదంతా లోగుట్టుగా జరుగుతున్న వ్యవహారమే... అయినప్పటికీ మాఫియా,రింగులీడర్లయితే ఏంటి చట్టం తన పని తాను చేసుకుని పోతుంది.అధికార పక్షమైనా, విపక్షమైనా చర్యలకు వెనకాడని రూరల్ సీఐ చెన్నకేశవరావు మెరుపు దాడులతో మాఫియా భరతం పడుతున్నారు.మద్యం,జూదం, కోడి పందాలకు అడ్డాగా మార్చేసే అసాంఘిక శక్తులకు ఈ నియోజకవర్గంలో చోటు ఉండబోదన్న స్పష్టమైన సంకేతాలతో అధికార యంత్రాంగం దండయాత్ర మొదలెట్టింది.బడాబాబుల నిజం స్వరూపాలు బయట పెడుతున్నారు.తీగలాగితే డొంక కదులుతుందనట్టుగా మాఫియా మూల కర్తల కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు. తాజాగా తుని పట్టణంలోని గణపతి నగర్లో సీఐ చెన్నకేశవ రావు జరిపిన మెరుపు దాడుల్లో మద్యం మాఫియా దొంగవ్యాపారం బయట పడింది.గణపతి నగర్లో సుర్ల గోవిందరాజు భవనంలో నిర్వహించిన తనిఖీల్లో రెండు లక్షల 46వేలు రూపాయల విలువ చేసే తెలంగాణా 180ఎంఎల్ మద్యం బ్యాటిల్స్ పట్టుబడ్డాయి. తుని మండలం కేవోమల్లవరానికి చెందిన సుర్ల గోవిందరాజులు, పసగడుగుల చీడిగతల్లి, నూకరాజు లపై కేసు నమోదు చేసారు.మద్యం మాఫియా మూలాలు దాని వెనుకున్న వారి కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు

## జిల్లాలో రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాలో రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.ప్రతివారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందుతున్న రెవెన్యూ అంశాల పరిష్కారం ఇతర రెవిన్యూ అంశాలపై బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లాస్థాయిలో, మండల స్థాయిల్లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేది కార్యక్రమంలో వివిధ భూ అంశాలకు సంబంధించి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రమైన పరిష్కారం అందించాలన్నారు. ఈ అర్జీలను తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించి, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, జాతీయ రహదారులకు అవసరమైన భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ నెల 14న నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనున్నదన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఆయకట్టు ప్రకారం సర్వే నెంబర్ల ఆధారంగా రైతుల ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ మండలాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్లు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీమణి, ఎన్.హెచ్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ మండలాల తహాశీల్దార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ వైఫల్యం వల్లే అభివృద్ధికి తమపై ఒత్తిడి: మంత్రి సుభాష్

### అందరితో చర్చించి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక మాజీ మంత్రి యనమల

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ,



వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక అవినీతి వల్ల అభివృద్ధిలో వెనక పడడంతో కొత్తగా వచ్చిన తమ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని అందువల్లే వేగంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఉమ్మడి గోదావరి జిల్లాతో పాటు కాకినాడ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందుగా మాజీ మంత్రి యనమల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించామని దీనికి ప్రతి నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే బాధ్యత వహించి పట్టబద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. సమస్యలు అధికంగా ఉన్నా హామీలు అమలులో ముందుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాలని వాటిని వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకొని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్ర ముందు ఉండాలనే కూటమి లక్ష్యంగా ఆయా నేతలు పనిచేస్తున్నారని యనమల చెప్పారు. గడచిన ఐదేళ్ల టీడీపీ హయాంలో 10.2 శాతం ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని యనమల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఆ వైసీపీ పార్టీ వారే బాగుపడ్డారని ప్రజల మాత్రం అప్పులుఊబిలో కూరుకుపోయారని యనమల చెప్పారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ అరాచక వైసీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించలేదని తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆ అభివృద్ధి వేగంగా జరగాలని వారు కోరుకంటున్నారని చెప్పారు. పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయాలని సుభాష్ సూచించారు. అందరు కలిసి పట్టభద్రుల ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేస్తామని మంత్రి సుభాష్ తెలిపారు.ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, ఎండి జహీరుద్దీన్ జిలాని, పెంకె శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గ అమ్మవారికి సారె సమర్పించిన ముత్తైదువులు

ప్రజాభూమి శంఖవరం



మండల కేంద్రం శంఖవరంలో గల విజయదుర్గ పీఠంలో శరన్నవరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకొని విజయదుర్గ అమ్మవారికి బుధవారం ముత్తైదువులు సారె సమర్పించారు. శంఖవరం గ్రామంలో గత 17 సంవత్సరాలుగా కారుకొండ శ్రీను, గంగాభవాని దంపతుల చేతుల మీదుగా పూజలు అందుకుంటున్నారు. విజయదుర్గ అమ్మవారు బుధవారం చదువుల తల్లి సరస్వతీ అమ్మగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం కావడంతో సరస్వతీ దేవిగా కనిపించే కనకదుర్గ అమ్మను దర్శించుకోవడానికి మహిళా భక్తులు తమ పిల్లలతో సహా తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకొన్నారు. అర్చకులు సత్యనారాయణమూర్తి పిల్లలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి, అక్షరాభ్యాసం చేయించారు. సుమారు 150 మంది విద్యార్థులకు కారుకొండ శ్రీను, గంగాభవాని దంపతులు పుస్తకాలు, పెన్నులు వితరణ చేసారు. దసరా నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా సుమారు 300 మంది మహిళలు అమ్మవారికి 18 రకాలతో సారె సమర్పించి, మొక్కలు తీర్చుకున్నారు. తొలుతగా మహిళా భక్తులు సారెను శిరస్సున ఉంచి, గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం గావించి అనంతరం సారెను అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి సమర్పించిన సారెను భక్తులకు పంపిణీ చేశారు.

## రైతులకు లాభసాటి వ్యవసాయం కోసమే ప్రకృతి వ్యవసాయం

ప్రజాభూమి శంఖవరం



సాగు చేస్తున్న రైతున్నకు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడి సాధించే లాభసాటి వ్యవసాయం కోసం ప్రకృతి వ్యవసాయ విధానం దోహదపడుతుందని శంఖవరం మండల వ్యవసాయాధికారి పడాల గాంధీ పేర్కొన్నారు. శంఖవరం మండలంలోని నెల్లిపూడి, వి వెంకటాపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏఓ గాంధీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏఓ గాంధీ మాట్లాడుతూ పంటకు సోకే చీడపీడల యాజమాన్యం చేపట్టడంలో ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధికదిగుబడి సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం వరిలో తెగుళ్ళ బెడద అధికంగా ఉందని, వాటిపై తీసుకునేచర్యలపై రైతులకు వరి క్షేత్రంలో వివరించారు. అనంతరం పంటల నమోదు, పంటల భీమా, పిఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలపై రైతులకు, వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు క్రాంతి, శ్రావణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామారావు, మురళీ, కుమారి, వెంకటేశ్వరరావు, టిడిపి నేతలు బద్ది రామారావు, రమణ, శ్రీను, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సరస్వతీ మాత గా లలితాదేవి

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శివాలయం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు వీరబాబు, దత్తు సోదరులు విద్యార్థులకు మహాగణపతి పూజ, సరస్వతి దేవి, ఇత్యాది పూజా కార్యక్రమాలు చేయించారు. సరస్వతి మాత అవతారంలో ఉన్న లలితా మాతకు సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ సేవా కార్యకర్తలు, భక్తుల సహాయ బృందం పిల్లలకు సరస్వతి అమ్మవారి చిత్రపటం , పెన్నులు,పులిహోర ప్రసాదములు అందజేశారు.

**తాటిపర్తి లో...**గొల్లప్రోలు మండలం తాడిపత్రి గ్రామంలోని శ్రీ అపర్ణాదేవి ఆలయంలో అమ్మవారిని సర్వస్వతీ మాతగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అకోండి ప్రభాకర శాస్త్రి పలువురు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అలాగే గొల్లప్రోలులోని కరణంగారి తోట వీధిలో వేంచేసి ఉన్న విజయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి,గొల్లప్రోలు

గొల్లప్రోలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ప్రారంభించగా 65 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే పేదలకు చీరలు, దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. గో సేవకు 4 బస్తాల బియ్యం అందజేశారు. అంతకుముందు రవిచంద్రన్ స్థానిక శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కుసుమంచి పాపారావు, గవర్నర్ సుభాష్, సెక్రటరీ వెలగా సతీష్, రీజనల్ చైర్మన్ కంతేటి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ మానేపల్లి బంగార్రాజు, జోన్ చైర్మన్ దంగేటి శ్రీ రామకృష్ణ, డిస్టిక్ ఆఫీసర్ గ్రంధి లచ్చన్న, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కేదారిశెట్టి చలపతి, శ్రీ సీతారామ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దర్శిపూడి వీర రాఘవులు, గొల్లపూడి భాస్కరం, గొల్లపూడి చలమయ్యతదితరులు పాల్గొన్నారు.



## బాలయోగి జ్ఞాపకార్థం అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో కృత్తి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో దివంగత లోక్ సభ మాజీ స్పీకర్ ,జి.ఎం.సి బాలయోగి, జ్ఞాపకార్థం 9వ సబ్ జూనియర్స్ అంతర్ జిల్లాల బాస్కెట్బాల్ పోటీలు ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజులు పాటు జరుగుతాయని బాస్కెట్బాల్ అసోసియేషన్ రామచంద్రపురం అధ్యక్షులు డాక్టర్ సి .స్టాలిన్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తులు తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను పదో తేదీ ఉదయం 9 గంటలకు రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారని అలాగే 12వ తేదీ ముగింపు సభలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాజ్యసభ సభ్యులు పెల్లి సుభాష్ చంద్రబోస్లు పాల్గొంటారని స్టాలిన్ ,చక్రవర్తులు ఈసంధర్బంగా పేర్కొన్నారు.

## పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు సాయం అందిస్తున్న జ్యోతుల మణి

ప్రజా భూమి జగ్గంపేట



పేద కుటుంబాలలో ఆడబిడ్డలకు వివాహం జరిపించే సమయంలో తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని లక్ష్యంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో అలాపు కృష్ణారావు కుమార్తె దేవి అప్పలదొర వివాహ వేడుకకు హాజరైన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కును అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయం వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురం శెట్టి శివాజీ, వల్లేపల్లి సత్యనారాయణ, ఉండమట్ల దొరబాబు, మణికంఠ, బస్వా చిన్నబాబు, జ్యోతుల సత్యమూర్తి, కోనేటి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ కమిటీ గద్దె మారుతి, తోలేటి సూర్యనారాయణ, కంటే ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల కాలనీ సరస్వతి దేవాలయంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీ గేటు వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో మూలా నక్షత్రం పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్సు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు పురాణ పండ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శేష సాయి శర్మ మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా ఈరోజు మూలా నక్షత్రం కావడం సరస్వతి దేవి అమ్మవారికి అతి ప్రీతి పాత్రమైన రోజు కావడంతో అమ్మవారి చెంతన పెట్టిన ఈ వస్తువులన్నీ 500 మంది విద్యార్థులకు అందజేయడం జరిగిందని పురాణ పండ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారు, అధికారి పెద్దకాపు, డిఇ సుబ్రహ్మణ్యం, సాయిరాం మాస్టర్, వీరసత్య, చందు, తులసి, సూర్యనారాయణ తదితరుల ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆ సరస్వతి దేవి ఆశీస్సులతో ఈ విద్యార్థిని విద్యార్థులంతా మంచి విద్యను అభ్యసించి వారి భవిష్యత్తు తో పాటు దేశానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి వీరభద్ర రావు మాస్టర్, ముక్కా పాలు బాబు, దనిశెట్టి వీరభద్రరావు, లోడగల త్రిమూర్తులు, చిక్కాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవిగా అమ్మ వారి దర్శనం!

ప్రజాభూమి, రామచంద్రపురం.



శరన్నవరాత్రుల్లో భాగంగా కనకదుర్గమ్మ వారు శ్రీజ్ఞాన సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం నియోజకవర్గంలో ఆయాచోట్ల దుర్గమ్మ వారి ఆలయాల్లో భక్తులు వేకువజామునే తమ పిల్లలతోతండోపతండాలుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో పాపయమ్మపేటలో ఉన్న శ్రీసీతారామ లక్ష్మణ హనుమ మందిరము నందు శ్రీ కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఏడవ రోజు అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున శ్రీజ్ఞాన సరస్వతి దేవిని సుమారు 200 మంది పిల్లలచే సరస్వతీ పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో దాసరి బాబులు అంగర కృష్ణ బుర్ర సంజయ్ కుమార్ అత్తిలి వెంకటరమణ, అంగర శ్రీను కొప్పాక త్రిమూర్తులు సత్తిరాజు కమిటీ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## అల్లి పూడిలో అత్యంత వైభవంగా శరన్నరాత్రి మహోత్సవాలు

### సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

ప్రజా భూమి కోటనందూరు



కోటనందూరు మండలంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని అల్లిపూడి దుర్గమ్మ ఆలయం వద్ద జగన్మాత నవరాత్రి వేడుకలు దేదీప్యమానం చేస్తున్నాయి. రోజుకో అలంకరణలో



దర్శనమిస్తున్న దుర్గమ్మ భక్తుల పూజలు అందుకుంటుంది ఈరోజు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భారీ సంఖ్యలో పిల్లలు మహిళలు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం - భృణ హత్యలను తీవ్రంగా పరిగణించడం జరుగుతుంది

### - రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్. కృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సాంస్కృతిక విశ్వాసాలు, సామాజిక కట్టుబాట్లతో లింగ వివక్ష ఏర్పడిందని, భృణ హత్యలకు పాల్పడినా, ప్రోత్సహించినా అటువంటి వారి విషయాల్లో చట్టపరంగా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని రాజమండ్రి రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. బుధవారం రాజమండ్రి ఆర్డీవో కార్యాలయంలో పీసీపీఎం డట్ చట్టం 1994 కి లోబడి ఉప జిల్లా స్థాయి మల్టీ మెంబర్ %డ% సబ్ జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షత పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లడుతూ, నేడు ఆధునిక కాలంలో కూడా బాలికల వ్యతిరేక, మగ పిల్లలు కావాలనే పక్షపాతంతో ఉండడ మనేదానికి హద్దు లేకుండ పోయిందన్నారు. ఆ కట్టుబాట్లనే సవాళ్ళను ఎదుర్కొని, ఇటువంటి అనాచారాలను తప్పని సరిగా రూపు మాపాల్సిన సామాజిక బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఆడశిశువులను వద్దనుకోవడం అనే అభ్యాసాలు భారతదేశంలో గల సామాజిక ,ఆర్థికపరమైనవిగా ఆపాదించడం జరుగుతోంది. భారత దేశంలో జరిగిన అధ్యయనాలు ఆడ శిశువులను వద్దనుకోవడానికి మూడు కారణాలను గుర్తించి నట్లు,ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మత పరమైన అంశాలు గా పేర్కొన్నారు. దేశ జనాభాలోయం కోల్పోతే విపరీతమైన పరిణామాలు చేసుకుంటా యన్నారు. స్కానింగ్ కేంద్రాలలో ఎక్కడైనా లింగ నిర్ధరణ తెలియజేసినచో అట్టి కేంద్రాలను మూసివేయడంతో పాటు సంబంధిత డాక్టరుకు జైలుశిక్ష కూడా పడే అవకాశాలు చట్టాల్లో పొందుపరచడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో విధిగా లింగనిర్ధరణ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భ్రూణ హత్యలు నివారిం చడంపై తీసుకొనవలసిన చర్యల పై సమావేశంలో చర్చించ డమైనది. ప్రతినెలా నిర్దిష్ట లక్ష్యాల సాధనకు స్కాన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అధికార్లను అదేశించినారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, రాజానగరం, కోరుకొండ, రాజమహేంద్రవరం ఐసిడిఎస్ అధికారులు , ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి గైనకాలజిస్ట్ , శిశువైద్యుడు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రూ ౯౫ కోట్లతో మురుగు నీటి శుద్ధి కేంద్రం-ఎస్టీపీ నిర్మాణం ఆనందదాయకం

**నేను చేసిన దీక్షకు ఇది ప్రతిఫలం : డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి**

**పేపర్ మిల్లు వ్యర్ధ పదార్థాలు కూడా హానికరం పూర్తిగా లేకుండా శుద్ధిచేయాలి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



95 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆవ రోడ్డులో మురికి నీటి శుద్ధి కర్మాగారం ( స్లీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్- ఎస్.టి.పి ) నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందని రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 54 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 34 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ రూ 7 కోట్లు వెచ్చించి ఎస్టీపీ నిర్మాణం చేయడం వలన రాజమహేంద్రవరం నగరం కాలువల నుండి వచ్చే మురుగునీరు శుద్ధి అవుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయం అధికారుల వారి ఆహ్వానం మేరకు కొత్తగా నిర్మిస్తున్న 50.6 ఎం ఎల్ డి ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వాటి గురించి అధికారులను అడిగి తెల్సుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఇ పాండురంగారావు అన్ని విషయాలను వివరించారు. ఈసందర్బంగా డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ గోదావరి పరిరక్షణ కోసం గతంలో తాను 46 రోజులపాటు చేసిన దీక్ష ఫలిస్తోందన్నారు. అలాగే మరో 5 ఎం ఎల్ డి ప్లాంట్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని, చాలావరకు ఆ పనులు పూర్తికావస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ పూర్తయితే 70 శాతం మేరకు ప్యూర్ వాటర్ లభిస్తుందని అన్నారు. 70 ఎం ఎల్ డి వాటర్ పంప్ చేసి మంచినీరుగా అందిస్తున్నారని అయితే ఇళ్లలో, ఆసుపత్రులనుంచి దాదాపు 50 ఎం ఎల్ డి వ్యర్ధమైన నేరుగా వెనక్కి వచ్చేస్తోందని, దీన్ని ఇక్కడ శుద్ధి చేసి, ఆ నీటిని పరిశ్రమలకు, నర్సరీలకు వాడుకోడానికి వీలుగ ఉంటుందని అధికారులు చెబుతున్నారని డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి పేర్కొంటూ, ఆ విధంగా ఉపయోగించుకోడానికి ముందుకు రావాలని కోరారు. పేపర్ మిల్లు వ్యర్ధపదార్థాలు కూడా నేరుగా గోదావరిలో కలపకుండా ఈ విధంగా శుద్ధి చేసేలా ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. అలాగే కాతేరు ఇసుక ర్యాంపుల దగ్గర టాయ్ లెట్స్ వాటర్ కలిపేయడాన్ని కూడా అరికట్టాలని విశ్వేశ్వర రెడ్డి మునిసిపల్ అధికారులను కోరారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ. పాండురంగారావు మాట్లాడుతూ 50.6 ఎం ఎల్ డి సామర్థ్యంగల నూతన ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం 15 నెలల వ్యవధిలో పూర్తికావాల్సి ఉందని, అయితే గడిచిన రెండు నెలల్లో వర్షాల వలన ఇబ్బందులు పడ్డామని తెలిపారు. అయితే ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అవసరమైన ఎక్విప్ మెంట్, మెన్ సిద్ధం చేసుకుంటున్నామని, లక్ష్యం ప్రకారం వచ్చే ఏడాది ఆగస్టు నాటికి నిర్మాణం పూర్తవుతుందని వివరించారు. శుద్ధిచేసిన నీటిని పరిశ్రమలకు , పార్కుల్లో మొక్కలకు, కడియం లోని నర్సరీలు వినియోగించే అవకాశం ఉందని సూచించారు. 30 ఎం ఎల్ డి సామర్థ్యం గల పాత ఎస్టీపీ ని కూడా వినియోగి స్తున్నామని, దీన్ని 10 బివోడి (బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్)కి తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ. పాండురంగారావుతో తో పాటు ఈ.ఈ మదర్స అలీ, ఏ.ఈ. శ్రీధర్, గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు దళిత నాయకులు దారా శేషుకుమార్, సీనియర్ దళిత నాయకులు దాసరి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మీకు నేనున్నాను... తోడుగా ఉంటా

**దివ్యాంగులకు తుని ఎమ్మెల్యే భరోసా**

**విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు అందజేసిన యనమల దివ్య**

ప్రజా భూమి తుని

దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంకిత భావంతో పని చేస్తున్నాయని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. కేంద్ర సామాజిక సాధికారిత మంత్రిత్వశాఖ సహకారంతో అలిమ్కో సంస్థ తుని నియోజకవర్గంలో 343 మంది విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ ఉపకరణాలు సమకూర్చింది. రాజా గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య

ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతులకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఆమె చెప్పారుమీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం ద్వారా ఏడాది పాటు ప్రజల్లో నడిచిన యనమల దివ్య వారి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుకున్నారు. మరి ముఖ్యంగా దివ్యాంగులకు చేదోడువాదోడుగా నిలుస్తానని ఆనాడే చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్న యనమల దివ్య మూడునెలల తిరగకుండానే దివ్యాంగుల ప్రధాన సమస్యలు అయిన కృత్రిమ ఉపకరణాలను సమకూర్చి శభాష్ యనమల బిడ్డ అంటున్నారు ఈ విభిన్న ప్రతిభావంతులు అంటున్నారు. తుని నియోజకవర్గ పరిధిలో గల దివ్యాంగుల కోసం అలిమ్కోసంస్థను సంప్రదించిన ఎమ్మెల్యే యనమల దివ్య దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈశిబిరంలో పలు ఉపకరణాలకు 343 మందిని ఎంపిక చేసారు. ఈప్రక్రియ సెప్టెంబరు 7వ తేదీన పూర్తయింది. ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా అలిమ్కోసంస్థ కేంద్రం దివ్యాంగుల సామాజిక, సాంస్కృతిక విద్య,ఉపాధి, ఆర్థిక సాధికారితే ధ్యేయంగా ముందుకు వచ్చింది. నెల రోజులు తిరగకుండానే దివ్యాంగులకు 55లక్షల86 వేల రూపాయల



విలువ చేసే పరికరాలను కేంద్ర సాధికారిత సంస్థ సహకారంతో ఇవాళ రాజా గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్య మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు చేతుల మీదుగా పంపిణీకి చేసారు మొత్తం 343మంది 529 ఉపకరణాలు అందుకున్నారు

ఇందులో బ్యాటరీ ట్రై సైకిళ్లు,సాధారణ ట్రై సైకిళ్లు,వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్ళు వంటి ఉపకరణాలు ఉన్నాయనీ క్యాంప్ ఇన్ చార్జ్ రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్,సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి,మోతుకూరి వెంకటేష్ ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్,చొక్కా అప్పారావు,పెంటకోట భాస్కర సత్యనారాయణ,చోడిశెట్టి గణేష్,కరపా అప్పారావు, గాడి రాజబాబు,గొర్లి అచ్చియ్యనాయుడు డాక్టర్ బొప్పన రాము, రామచంద్ర రాజు దంతులూరి బాబు పరవాడ%ష్ట% తాతబాబు,వెలగా వెంకట కృష్ణారావు, పృథ్వీ,అప్పన రమేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, కుక్కడపు బాలాజీ, తటవర్తి రాజా,గంట్ల చిన్నారావువివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## చంద్రశేఖర్ సేవలు అభినందనీయం! మంత్రి సుభాష్ తండ్రి సత్యం.

**సేవాగుణం ఉండాలే తప్ప ప్రతిష్ట కోసం చేసేది సేవ కాదు.**

**నిరుపేదల బాదలు చూసే ఆసరా మొదలుపెట్టా**

ప్రజాభూమి, రామచంద్రపురం.

జనసేన ఇన్చార్జి చంద్రశేఖర్ నిరుపేదలకు చేస్తున్న సేవలు అభినందనీయ మని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. ఈమేరకు రామచంద్రా పురం ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ,బాలింతలకు పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాలు , రొట్టెలను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అక్కడున్న బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అందజేశారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికీ అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్ర పటాన్ని సత్యం , చంద్రశేఖర్లు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈసంద౯ర్బంగా సత్యం మాట్లాడుతూ గతంలో కరోనాకు ముందు పాలు,రొట్టే పంపిణి కార్యక్రమం అమలులో ఉండగా దానిని మళ్ళీ ఈరోజు తిరిగి ప్రారంబించడం శుభపరిణామం అని అన్నారు. దీంతో దూరప్రాంతాలనుండి వచ్చే వారి ఆకలి బాధలు తీరతాయనిఅన్నారు. ఆయన పేరు కోసం సేవాకార్యక్రమాలు చేయడం లేదని సేవా దృక్పథంతోనే చంద్రశేఖర్ ముందుకు వెళుతున్నారని అన్నారు. అలాగే



డొక్కా సీతమ్మ ఆసరా నిరంతరం కొనసాగించడం అభినందనీయమని సత్యం అన్నారు. సేవచేయాలన్న గుణం ఉన్నవారు పేరు కోసం తాపత్రయం పడరాని ఆయన అన్నారు. అలాంటి చంద్రశేఖర్ తో తమకు సత్సంబంధాలు ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని ఈసంధర్భంగా సత్యం పేర్కొన్నారు. అనంతరం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు సందర్భాల్లో నిరుపేదల కష్టాలను దగ్గరుండి చూస్తానని ప్రదానంగా ఎస్సీ,ఎస్టీ, కులస్తులు కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే ఆరోజు తినడానికి తిండిలేని పరిస్థితి గమనించి తమ అదినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాను డొక్కా సీతమ్మ ఆసరా కార్యక్రమం ద్వారా నిత్యావసర సరుకులైన, బియ్యం,నూనె,ప్పుదినుసులు నెలకు సరిపడా తదితర వస్తువులు పార్టీలకు అతీతంగా నిరంతరం అందించడం జరుగుతుందని చంద్రశేఖర్



చెప్పారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని సత్యం, చంద్రశేఖర్ లు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, కూటమి నేతలు గొల్లపల్లి కృష్ణ, సంపత్, అంకం శ్రీను, కంచుమర్తి బాబురావు, వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీను, జనసేన , తెలుగుదేశం, బిజెపి నాయకులు, అబిమానులు , ఆసుపత్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# ప్రొఫెసర్ జి.వి రమణకు దసరా పురస్కారం

## - అభినందించిన నల్లాని రాజేశ్వరి



ప్రజాభూమి, అనంతపురము

శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి.రమణకు దసరా పురస్కారం లభించింది. అవని వారధి ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ నిర్వాహకులు సమాజ సేవ చేస్తున్న వారికి దసరా పురస్కారాన్ని ప్రతి ఏటా అందిస్తారు. వివిధ రంగాల్లో చేస్తున్న సేవలకు గాను ఎస్కేయూ ప్రొఫెసర్ జి.వి. రమణను ఈ పురస్కారానికి ఎంపిక చేసి అందించారు. కాగా దసరా పురస్కారం అందుకున్న ప్రొఫెసర్ ను ప్రముఖ కాలమిస్ట్, సామాజికవేత్త, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నతవిద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవారంగాల్లో ప్రొ. రమణ స్ఫూర్తిదాయకమైన సేవలందిస్తున్నారని నల్లాని ప్రశంసించారు.

# తపాలా శాఖచే ఉత్తరాల పోటీలు

## -విజేతలకు నగదు పురస్కారాలు

ప్రజాభూమి హిందూపురం టౌన్

ప్రజల్లో స్టాంపుల సేకరణ పై అభిరుచి పెంపొందించడంలో భాగంగా తపాలాశాఖ ఆధ్వర్యంలో ఉత్తరాల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక హిందూపురం డివిజన్ సహాయ సూపరింటెండెంట్ మల్లికార్జున, పోస్ట్ మాస్టర్ మార్కండేయ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పోటీలకు 18 సంవత్సరాలు లోపు ఒక విభాగం, 18 సంవత్సరాల పైబడిన వారికి మరో విభాగంగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. "%ఙష్త్రవ యశీఎ శీట ఎతీఅఅస్త్ర: అఎజూశీత్మీఅఎవ శీట శ్రీవీవతీం అఅ ఖ ఎఅస్త్రత్మీశ్రీ ఖస్త్రవ%". అనే శీర్షికన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్, హిందీ తో పాటు అన్ని ప్రాంతీయ భాషల్లో ఉత్తరాలు రాయవచ్చన్నారు. ఇన్ ల్యాండ్ లెటర్ పై రాసే అభ్యర్థులు 500 మాటలకు మించకుండా, %ూ%4 సైజు కాగితంపై ఉత్తరం రాసే అభ్యర్థులు 1000 మాటలకు మించకుండా స్వంత దస్తూరి తో రాసి ఉంటుందన్నారు. రాసిన ఉత్తరాలను హిందూపురం డివిజన్ పోస్టల్ కార్యాలయానికి చేరుకునేలా పోస్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ డిసెంబర్ 14వ తేదీ వరకు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉత్తరంగా ఎంపికైన అభ్యర్థులకు ప్రథమ బహుమతి కింద రూ. 25000, ద్వితీయ బహుమతి కింద రూ. 10000, తృతీయ బహుమతి కింద రూ. 5000 నగదు పురస్కారం కింద అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే జాతీయస్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉత్తరానికి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.50 50 వేలు, రూ.25 వేలు, రూ.10 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు తమ సమీపంలో ఉన్న తపాలా కార్యాలయాలను సంప్రదించవచ్చని వారు వివరించారు.

# పోస్టల్ రాష్ట్రస్థాయి విజేత నవోదయ విద్యార్థి

ప్రజా భూమి, లేపాక్షి:



యూనివర్సల్ పోస్టల్ యూనియన్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్ష ల్లో జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థిని తృతీయ బహుమతిని సాధించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముంతాజ్ బేగం తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మల్లికార్జున, హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ నవోదయ పాఠశాలలో ప్రపంచ పోస్టల్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి మూడో బహుమతి విజేత 11వ తరగతి చదువుతున్న హేమలతకు ఐదువేల రూపాయల నగదు బహుమతితోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తపాలా వ్యవస్థపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఇటువంటి పోటీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షలో 2000 మంది పైబడి విద్యార్థులు హాజరయ్యారన్నారు .అందులో మొదటి బహుమతి నంద్యాల పట్టణంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాల కు చెందిన విద్యార్థికి, రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి మచిలీపట్నం పట్టణానికి చెందిన సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల విద్యార్థినికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది నరసింహమూర్తి, జబీబుల్లా, వెంకటేశ్ లతోపాటు నవోదయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం ఏర్పాటు

ప్రజా భూమి గాజువాక



భగవాన్ పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో పత్రీజీ పిరమిడ్ స్ప్రిచువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీసాల శివగణేశ్వరరావు అధ్యక్షతన బ్రహ్మ విద్వరిష్ట శ్రీమతి తటవర్తి రాజ్యలక్ష్మి గారిచే ఆత్మ జ్ఞాన శిక్షణ శిబిరం పెద గంట్యాడ కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. దేవీ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఈ తొమ్మిది రోజులు అవతారం యొక్క విశిష్టతను తెలియజేశారు. ధ్యానం ద్వారానే ఆత్మ జ్ఞానం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రతి ఒక్కరు ధ్యానులుగా, శాకాహారులుగా మారాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రేవతి దేవి, వనిత, పద్మావతి, భానుమతి, దేవిక, లక్ష్మి, కనక లక్ష్మీ, ధనలక్ష్మి, అప్పలరాజు, నీలకంఠం, పోలి రాజు, రామారావు, పాలచిన అప్పారావు, కనకారావు, ఆదిలక్ష్మి, లీలావతి, రమణ రావు, ఇంకా అనేకమంది పాల్గొన్నారు

# అన్న సమారాధన



ప్రజా భూమి గాజువాక:

72వ వార్డ్ సీతారామ నగర్ కాలనీ(సోషల్ వెల్ఫేర్ కాలని) లో గణేష్ ఫ్రండ్స్ యూత్ ఆధ్వర్యం లో భారీ అన్న సమారాధన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 72వ వార్డ్ ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) హాజరై వారి చేతుల మీదుగా అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకొందామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గణేష్ ఫ్రండ్స్ యూత్ కమిటీ సభ్యులు మధు, నాగేంద్ర, గుణ, చందు, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తెరచుకోని వార్డు సచివాలయాలు-నిర్లక్ష్యం వీడని ఎమ్యూనిటీ కార్యదర్శులు

## -హాజరు కే కాదు సచివాలయానికి సైతం రాని వైనం

ప్రజాభూమి హిందూపురంటౌన్






నిర్లక్ష్యానికి నిదర్శనం సచివాలయ కార్యదర్శులు అని చెప్పవచ్చు. కనీస పనులు సైతం చేయకుండా ఉదయం, సాయంత్రం రెండు పూటలా హాజరు వేసి, వేతనాలను తీసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీంతో కూటమి ప్రభుత్వం సచివాలయ కార్యదర్శుల సేవలను వినియోగించుకోవాలని, ఆయా సచివాలయాలలో విధులు నిర్వహించే ఆయా విభాగాల కార్యదర్శులకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మున్సిపల్ ఇంజినీర్లు పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న ఎమ్యూనిటీ కార్యదర్శులతో గతం వారంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను, వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి సమగ్రంగా వివరించి, తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో అందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయినప్పటికీ పురపాలక సంఘ వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఎమ్యూనిటీ కార్యదర్శులు అధికారుల ఆదేశాలను భేఖాతరు చేసి వారు వచ్చిందే సమయం.... చేసిందే ఉద్యోగం అన్న విధంగా ఎమ్యూనిటీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. హిందూపురం పురపాలక సంఘంలో 43 సచివాలయాలు ఉన్నాయి. ప్రతి సచివాలయంలోనూ అయా విభాగాలకు సంబంధించిన పది మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఎమ్యూనిటీ కార్యదర్శులు వారు విధులు నిర్వహించే సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా, పైప్ లైన్ మరమ్మతులు, మురుగు కాలువలు, రోడ్లు, కల్వర్టులు, వీధి దీపాల నిర్వహణ, డీసిల్టేషన్ తదితర పనులతో పాటు ప్రతిరోజు ఉదయం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల హాజరును ఆయా సచివాలయాల్లోనే కార్యదర్శులు తీసుకోవాల్సి ఉంది. వార్డులో పర్యటించి అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పురపాలక సంఘానికి పంపాలి. ఆయా వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎం.బుక్ లో నమోదు చేయాల్సిన బాధ్యత ఎమ్యూనిటీ కార్యదర్శులపై ఉంది. వీటితో పాటు జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయించాల్సి ఉంది. అయితే ప్రతి రోజు ఉదయం 7.30గంటలకు ఎమ్యూనిటి కార్యదర్శులు ఆయా సచివాలయాల వద్ద వారి పరిధిలో ఉన్న వీధి దీపాల, వాటర్ మ్యాన్, తదితర అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల హాజరు తీసుకోవాల్సి ఉంది. అయితే ఉదయం 8.30 గంటలు అయినప్పటికి ఏ ఒక్కరూ కూడా సచివాలయానికి వచ్చి వారి హాజరు తీసుకోవడం లేదు. దీంతో ఎవరు ఎక్కడికి వెళుతున్నారో అర్థం కావడం లేదు. గత నాలుగు రోజులుగా పట్టణ వ్యాప్తంగా నీటి సమస్య తీవ్రం అయింది. వెంటనే సచివాలయాల పరిధిలో ఎ మ్యూనిటి కార్యదర్శులు పర్యటించి, ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ లను ఏర్పాటు చేసి, నీటి సరఫరా చేసి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. అయినా తమకు ఎందుకులే అనే విధంగా వీరు విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైన మున్సిపల్ కమిషనర్, ఇంజనీయర్లు వీరిపై చర్యలు తీసుకుని, ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ మార్గదర్శకాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సి అవసరం ఉంది.

# వాతావరణానికి అనుగుణమైన మార్పులు జిల్లాలో పది గ్రామాల్లో సిఆర్‌విడిపి అమలు

## రెండు రోజుల సదస్సులో ఎఎఫ్ ఎకాలజీ కసరత్తు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





వాతావరణలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గ్రామ సుస్థిరాభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరముంది' అని ఐఐఎస్‌సి (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు) రిటైర్డ్ ప్రొఫెసరు ఎన్‌హెచ్.రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పది గ్రామాల్లో క్లైమెట్ రిజిలెంట్ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (సిఆర్‌విడిపి)ని అమలు చేయాలని తలపెట్టింది. దీని అమలుకు ముందుగా నిపుణులతో అవసరమైన కసరత్తును చేపట్టింది. ఇందులో బుధ, గురువారాలు రెండు రోజుల పాటు ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో సదస్సును చేపట్టింది. ఈ సదస్సు ప్రారంభోపన్యాసం ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి చేపట్టారు. అనంతపురం జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, పంటల సరళీ అన్ని అంశాలను విషదీరించారు. అనంతరం సిఆర్‌విడిపి గురించి ఎఎఫ్ ఎకాలజీ పిఎంఇ లీడ్ బ్రహ్మేశ్వర్ తెలియజేశారు. అనంతరం ఐఐఎస్‌సి ప్రొఫెసరు రవీంద్రనాథ్ మాట్లాడుతూ కర్బన ఉద్గారాలు, కాలుష్యం పెరిగిన నేపథ్యంలో వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని తెలిపారు. ఒకటి,రెండు సంవత్సరాల్లో ఇది పరిశీలిస్తే అర్థమవదని చెప్పారు. గడిచాన మూడు, నాలుగు దశాబ్దాల గణాంకాలు తీసుకుని పరిశీలిస్తే వాతావరణంలో ఎటువంటి వైవిధ్యం ఏర్పడుతోందన్నది స్పష్టమవుతుందని తెలియజేశారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ముందస్తుఆ అంచనా వేయగలుగుతున్నప్పటికీ కొద్ది కాలానికి మాత్రమే అందుబాటులో ఉందని చెప్పారు. ఏడాది ముందుగానే వాతావరణ పరిస్థితులను అంచనా వేసి అందుకు అనుగుణమైన నష్ట నివారణ చర్యలు తీసుకునే విధమైన సాంకేతికత ఇంకా అందుబాటులోకి రాలేదని వివరించారు. అయితే వస్తున్న మార్పులను అంచనా వేసి అందుకు అనుగుణమైన మార్పులతో వ్యవసాయ రంగంలో తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు. అప్పుడు నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోగలమని వివరించారు. ఐఐఎస్‌సికి చెందిన మర సభ్యురాలు సుస్మ అనంతపురం జిల్లాలో చోటు చేసుకున్న వాతవరణ మార్పులను అధ్యయనం చేశారు. వీటి వివరాలను ఆమె వివరించారు. అనంతపురం జిల్లాలో తాము పది మండలాలను పరిశీలించినట్టు చెప్పారు. అందులో 45 శాతం వర్షపాతంలో ఏటా వ్యత్యాసముంటోందన్నారు. అంటే ఒక్క సంవత్సరం పడితే ఎక్కువైనా పడుతుంది. లేదా సగానికిపైగా తక్కువైనా పడుతోందన్నారు. ఇది పంటలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. భోజన విరామం అనంతరం వర్షాభావ పరిస్థితుల్లో తమ సంస్థ ఆధ్వర్యంలో అనుసరించిన సస్యరక్షణ యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్త యలమందారెడ్డి తెలిపారు. సాయంత్రం అనంతపురం జిల్లా వ్యవసాయాధికారిణి మల్లేశ్వరమ్మ కూడా పాల్గొని జిల్లాలోని పంటల సరళీ, వాతావరణ ప్రభావాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎస్‌కె ప్రిన్సిపల్ సైంటిస్టు విజయశంకర్ బాబు, రిటైర్డ్ క్రీడా డైరెక్టరు బండి వెంకటేశ్వర్లు, సాంకేతిక సహాయకులుగా సి.కె. గంగూలి, బక్తర్ వలి, ఎఎఫ్ ఎకాలజీ ప్రతినిధులు మురళీకృష్ణ, మీడియా కో ఆర్డినేటరు ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి నడిమివంక పరిసర కాలనీలు నీట మునగనివ్వం

- మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- రూ.124 కోట్లతో వంకలకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు
- డ్రైనేజీల ఎత్తు పెంచి.. శాశ్వత పరిష్కారం చూపిస్తామన్న ఎమ్మెల్యే
- కాలనీల్లో డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



నగరంలోని నడిమివంక, మరవవంక పరిసర కాలనీలను మరోసారి నీట మునగనివ్వమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన 48వ డివిజన్ లో బుధవారం పర్యటించారు, సోమనాథ్ నగర్, ఆర్కే నగర్, రజక్ నగర్ ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఎక్కువగా డ్రైనేజీ సమస్యలు అలాగే వీధి లైట్ల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంక్షేమ పథకాల విషయంలో కూడా తమ సమస్యల్ని ఎమ్మెల్యేకి వివరించారు. ఈ మూడు కాలనీల వాసులు భారీ వర్షాల సమయంలో నడిమి వంక నుంచి నీరు ఇళ్లలోకి వస్తోందని.. దీనివల్ల చాలాసార్లు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇప్పటికే నడిమివంక, మరవవంక కాల్వలకు రిటైనింగ్ వాల్ తో పాటు డ్రైనేజీలు ఎత్తు పెంచే విధంగా 124 కోట్లతో అంచనాలు వేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి మంత్రి నిమ్మల రామానాయుడుకు కూడా విజ్ఞప్తి చేశామని, ఆయన కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అలాగే కాలనీలో ఎమ్మెల్యే దృష్టికొచ్చిన సమస్యల్ని పరిష్కరించాలని అక్కడికక్కడే మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు కాలనీల్లో పనులు చేపడతామన్నారు. పార్కుల అభివృద్ధి కూడా త్వరలోనే ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగుత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి నాయకులు నరేంద్ర చౌదరి, శ్రీనివాస్ చౌదరి, కృష్ణ, నాగేంద్ర, కృష్ణారెడ్డి, గుర్రప్ప, వాసు, మహేశ్వరి, జావిద్, తనీష్, బిజెపి నాయకులు పామిశెట్టి రంగనాథ్, అయ్యన్న, రామాంజనేయులు, బాషా సోమనాథ్ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## - అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయనందు గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్(వీ ఓ మీటింగ్స్), గ్రామస్థాయి సమైక్య గ్రూపులందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ల ద్వారా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీయువకులకు , గర్భిణీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.

స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ, హై స్కూల్సు, కేజీబీవీలు, ప్రైవేటు, గవర్నమెంట్ విద్యా సంస్థలందు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగు కొనసాగించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ పి సి పి ఎన్ డి టి సెక్స్ సెలక్షన్ నేరమని,ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సామానమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు మాట్లాడుతూ, సోషల్ మీడియాను పూర్తిగా ఉపయోగించుకోవాలని, బస్సులైతేనేమి, ముఖ్యంగా ఆటోలు బ్యాక్ సైడు లింగనిర్ధారణ మెసేజ్ పెట్టి చట్టం అవగాన పోస్టర్స్ అతికించి ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో ఉన్న వివిధ అనుబంధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మావతి, చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రవికుమార్, పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి శ్రీకాంత్ , ఆర్ డి టి సంస్థ డాక్టర్ దుర్గేష్, రెడ్స్ సంస్థ భానుజా, డెమో త్యాగరాజు, ఆరోగ్యవిద్య బోధన అధికారి గంగాధర్ , వేణు, విజయ్, షఫీ , కిరణ్ ,లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు.

# శ్రీ తారా నీల సరస్వతి దేవిగా భక్తులకు కటాక్షం




ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ శక్తి పీఠంలోని దేవతలకు శ్రీ దశమహావిద్య దినోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం – ఏడవ రోజు లి శ్రీ తారా నీల సరస్వతీ దేవికి ప్రాతఃకాల అభిషేకము, పూజ మరియు హెూమం,మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి స్వామి వారి ఆశీస్సులతో మాతృశ్రీ రమ్యానంద భారతీ మహాస్వామిని వారి కరకమలములచే 10 సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమంలి సంతాన లక్ష్మీ హెూమం మరియు పూజ,లి మాతృశ్రీ రమ్యానంద భారతీ మహాస్వామిని వారి దివ్య సమక్షంలో విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్ర లేఖన పోటీల నిర్వహణ, ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమా గారు మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతుల ప్రధానోత్సవం.స్త్రీ మూర్తులకు సువాసినీ పూజ.శ్రీ మాతాజీ వారి దర్శనములు, మంత్రోపదేశములు.సాయంత్రంపూజ్యశ్రీ మాతాజీ వారి కరకమలములచే శ్రీ తారా నీల సరస్వతీ దేవి అవతారమునకు విశిష్ట పూజ, దర్బారు సేవ, కళాకారులచే గాన కచేరి మరియు అమృతభాషణం, ఆలయాలు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

# సకల విద్యా దేవి శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు కటాక్షం

ప్రజాభూమి, రామచంద్రపురం



దేవీ నవరాత్రులలో మూలా నక్షత్ర ప్రయుక్త మహాపర్వదినమును పురస్కరించుకొని బుధవారం ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం సూరవారి పల్లి గ్రామంలో వెలసి ఉన్న సురభి గో సంరక్షణశాలలో విద్యార్థులచే సరస్వతీ పూజ నిర్వహించబడినది. పూజలోని ప్రతి ఉపచారము యొక్క విశిష్టతను పిల్లలందరికీ వివరించారు. అమ్మవారికి నివేదన చేసిన ప్రత్యేకమైన ప్రసాదమును పిల్లలందరికీ అందించారు. అనంతరం అంగరంగ వైభవంగా అమ్మవారు గోశాల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు. తదుపరి భక్తులచే దర్బార్ సేవ, కుంకుమ అర్చనలు జరిగాయి. భక్తి పాటలు కచేరి జరిగింది చివరగా భక్తులకి తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు.

# జాతీయ స్థాయి లో పథకాలు సాధించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.



ప్రజాభూమి,తిరుపతి,

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పథకాలు సాదించిన బాల బాలికలను అభినందిస్తూ జాతీయ స్థాయిలో పథకాలు సాధించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వ ర్ పేర్కొన్నారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఈ నెల 3 నుండి 5 వరకు కృష్ణ జిల్లా, నున్న లో నిర్వహించిన 68 వ రాష్ట్ర స్థాయి కుస్తి పోటీలలో విజేతలైన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో నే కాకుండా జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలలో రాణించాలని, కుస్తీ పోటీలలో విజేతల బాలబాలికలకు వారు సాధించిన మెడల్స్ ను,మేమంటోలను అందజేసి వారి అభినందించి బాల బాలికలతో గ్రూప్ ఫోటో దిగారు.జిల్లా క్రడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 5 వరకు కృష్ణ జిల్లా, నన్ను లో నిర్వహించిన 68 వ రాష్ట్ర స్థాయి కుస్తి పోటీలలో జిల్లా నుండి అండర్ 14 సం, అండర్ 17 సం, అండర్ 19 విభాగాలలో బాల బాలికలు పాల్గొని, 24 బంగారు,19 వెండి,19 కాంచ పథకాలు సాధించారని,రాష్ట్ర స్థాయి లో అండర్ 17 మరియు అండర్ 19 బాలురు మరియు ,అండర్ 14,అండర్ 19 బాలికలు ఓవర్ అల్ ఛాంపిన్ గా నిలిచారు.వీరి లో 24 మంది బాల బాలికల ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి లో నిర్వహించే పోటీలకు అర్హత సాధించారు.ఈ నెల 23 నుండి 27 వరకు మెరిట్ ఉత్తరప్రదేశ్ రాష్టంలో నిర్వహించే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు అర్హత సాదించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్,కుస్తీ కోచ్ ఉదయ్, డి ఎస్ ఏ కోచ్ లు సుమతి,వినోద్,మహజీజ్,ప్రేమనాద్,కుస్తీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతం.. శ్రీనివాసుని వసంతోత్సవం..

ప్రజాభూమి, తిరుపతి రూరల్



తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30గంటల వరకు వసంతోత్సవం వైభవంగా జరిగింది. వసంత ఋతువులో మలయప్ప స్వామికి జరిగే ఉత్సవానికి 'వసంతోత్సవం' అని పేరు ఏర్పడింది. సుగంధ భరిత పుష్పాలను స్వామికి సమర్పించటమే కాకుండా వివిధ రకాల ఫలాలను తెచ్చి స్వామికి నివేదించుట కూడా ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. బ్రహ్మోత్సవాలలో స్వామి, అమ్మవార్లు, ఉదయం, సాయంత్రం అలంకరణలు, వాహన సేవల్లో పాల్గొని అలసి వుంటారు. కావున ఉపశమనం కల్పించేందుకు వసంతోత్సవాలు నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. వసంతోత్సవంలో భాగంగా చందనంతో పాటు పలురాకల సుగంధ పరిమళ ద్రవ్యాలతో శ్రీ, భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి విశేషంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు, భక్తులు, వాహన మోతదారులతో కలసి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ ఆహ్లాదకరంగా వసతాలు (గంధం కలిపిన నీళ్లు) చల్లుకున్నారు.



# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలి :

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్.

ప్రజాభూమి,తిరుపతి



ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా పి డి, డిపిఓ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఎంపీడీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఏపీఓలు,పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారుల తో జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లా లో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ సంవత్సరములో చేసే అభివృద్ధి పనులకు సంబంధించి ఆ గ్రామం లో బోర్డు ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా,పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పంచాయతి సెక్రటరీలు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను పూర్తిచేయాలని, పంచాయతీ సెక్రటరీలు రెండు రోజులు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణకు సంబంధించి టామ్ టామ్ వేయించా లన్నారు. భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం చేయాలని, పంచాయతీ పరిధిలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు, భూ పూజ వంటి కార్యక్రమాల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు.పంచాయతీరాజ్, నీటి సరఫరా శాఖల ద్వారా పంచాయతీ పఫదిలో మంజూరు చేసిన పనులను గ్రామ గ్రౌండింగ్ కు సంబంధించి పంచాయతి సెక్రటరీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ పరిధిలో ఎక్కడెక్కడ ఏఏ పనులు చేసే వాటికి సంబంధించి ఎప్పుడు పూర్తి చేస్తారన్న పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలకు తెలియజేసే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ గ్రామాలలో సిసి రోడ్లు,శ్మశాన వాటికల గుర్తించిన వాటికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్,జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి, మండల స్థాయి లో యం పి డి ఓ లు, పంచాయతీ సెక్రటరీ లు,ఏ పి ఓ లు,పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఈ ఈ లు,డి ఈలు,ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత, గజవాహనాలపై శ్రీహరి వైభవం: శ్రీవారిపై భక్తితో సారె సమర్పించిన చంద్రగిరి భక్తులు

ప్రజా భూమి, తిరుపతి రూరల్

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన ఉదయం 7 నుంచి 10 గంటల వరకు హనుమంత వాహనంపైన, రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గజవాహనం పైన శ్రీ మలయప్ప స్వామి వారు కొలువుదీరి గ్రామంలోని వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. హనుమంతుడు భగవత భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం, చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడిగా, లంకాభీ కరుడిగా ప్రసిద్దున ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి గ్రామంలో దర్శనమివ్వడం భక్తులను ఆనందపరవశులను చేసింది. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచనగావించిన మహనీయుడు. అందుకే వాహ్యావాహకరూపంలో ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్వం ఒనగూరుతుంది.

గజవాహనంపై కొలువుదీరి కదలివచ్చే శ్రీవారిని దర్శించుకుంటే కర్మవిముక్తి కలుగుతుందని పురాణాల ద్వారా తెలుస్తోంది. పద్మావతి అమ్మవారికి సేవలందించే గజరాజులను తన వాహనంగా చేసుకున్న శ్రీపతి, తనను ఆశ్రయించిన వారికి అమ్మవారి అనుగ్రహం కూడా లభిస్తుందని, దీర్ఘకాలం పట్టిపీడిస్తున్న కష్టాలు సైతం దూరం అవుతాయని ఈ వాహన సేవ ద్వారా తెలియజేశారు. మొసలి చేతికి చిక్కిన గజరాజును కాపాడటానికి వైకుంఠం నుంచి ఎవరికీ చెప్పకుండా, ఆయుధాలు ధరించకుండా కదలివచ్చిన శ్రీ మహావిష్ణువు



సంసార సాగరంలో చిక్కిన వారు తనను సంపూర్ణ విశ్వాసంతో పిలిస్తే పలుకుతానంటూ తెలియజేయడమే ఈవాహనసేవ పరమార్థమని పండితులు తెలిపారు. రాజులను పట్టాభిషేకాది సమయాలలో గజాలపై ఊరేగిస్తారు. ఒక విశిష్టమైన వ్యక్తిని ఘనంగా సన్మానిం చాలంటే గజారోహణం చేసే ప్రక్రియ నేటికీ ఉంది. శ్రీ వేంకటేశ్వర స్వామి గజవాహనరూఢుడై తిరగడం భక్తులకు మరపురాని దృశ్యం. కాగా చంద్రగిరి మండలం నుంచి తొండవాడ, శానంబట్ల, పిచ్చినాయుడు పల్లి, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయతీలకు చెందిన భక్తులు శ్రీవారిపై భక్తితో సారెను తీసుకువచ్చారు. సారె తెచ్చిన భక్తులను గ్రామ శివార్ల నుంచి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం అందరికీ దగ్గరుండి అల్పాహారం వడ్డించి ప్రతి ఒక్కరనీ ఆప్యాయంగా పలుకరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.



### కన్నుల పండువుగా స్నపన తిరుమంజనం

హనుమంత వాహన సేవ ముగిసిన తరువాత కల్యాణ మండపంలో జరిగిన స్నపన తిరుమంజనం కన్నులుపండువుగా సాగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచామృతం, గందము, పసుపు, కుంకుమలతో పాటు పంచగవ్య సుంగద భరిత పరిమళాలతో కూడిన ద్రవ్యాలతో అభిషేకించారు. వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల మద్యన తిరుమంజన సేవ వైభవంగా జరిగింది.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హనుమంత వాహనం, గజ వాహనాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవతా మూర్తుల కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు దేవతా మూర్తుల వేషదారణలు ధరించి వాహనం ముందు వెళుతుండగా భక్తులు వారితో కలసి సెల్ఫీలు తీసుకుని భక్తితో నమస్కరించారు.

# శ్రీ పరిపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా 30 వేల మంది విద్యార్థులతో త్రికోటి సరస్వతి పూజ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

గాలి అంతట ఎలా ఉంటుందో ఆ గాలిని ఇచ్చే భగవంతుడు కూడా అంతటా ఉంటాడని శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు అన్నారు.భగవంతుడు అంతటా ఉన్నాడు కాబట్టే గాలిలాగా ఆయనకూ ఒక పేరు పెట్టారు ఆ పేరే విష్ణు. దైవము ఒకచోటే పరిమితం కాదు అంతటా ఉంది అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న 'మహాశక్తి యాగం' కార్యక్రమంలో భాగంగా బుధవారం సుమారు 30 వేల మంది విద్యార్థినీ విద్యార్థులతో త్రికోటి సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. సరస్వతీ మాత ఫోటో, పూజా సామాగ్రి నిర్వాహకులు అందజేయగా విద్యార్థులు ఈ పూజలో పాల్గొన్నారు.కాకినాడ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావడంతో శ్రీపీఠం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా చిన్నారులు సరస్వతీ పూజలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారు ఓంకార్యం చెప్పగా శ్రద్ధగా విని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు."శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం" అంటూ స్వామి వారు శ్లోకం మొదలు పెట్టగా ఆయన్ను అనుసరించి విద్యార్థులు శ్లోకాలను మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ

మనందరం సంస్కృతంలో భగవంతున్ని ప్రార్థిస్తాం, కానీ దానికి అర్థం మనకు తెలియకపోతే అది కూడా ఒక జపాన్ లాంగ్వేజ్ లాగా, ఒక చైనా లాంగ్వేజ్ లాగా, లేదా ఒక ఇటలీ లాంగ్వేజ్ లాగా ఉంటుంది.దాని అర్థం మనం తెలుసుకుంటే అది మన సొంతం అవుతుంది. లేదా అది మనకు సంబంధం లేనట్లుగా అయిపోతుంది అన్నారు. శుక్లాంబరధరం అంటే తెల్లని వస్త్రం ధరించిన వాడు అని విష్ణుం చతుర్భుజం అంటే నాలుగు చేతులు కలిగిన వాడు అని అర్థం అన్నారు. మహావిష్ణువు ఎలాగైతే ఆయన్ని మనం జగద్రక్షకుడు అంటామో అలాగే మహాగణపతి కూడా మహా విష్ణువు లాగా ఎటువంటి విఘ్నాలు రాకుండా రక్షించే వాడు అని అర్థం అని వివరించారు. అమ్మవారిని మనం ప్రార్థిస్తూ అమ్మా..... తెలివినీ దగ్గర నుంచి పుట్టింది, జ్ఞానం నువ్వే, విద్య నువ్వే, మేధాసంపత్తి నువ్వే, ప్రజ్ఞా నువ్వే, అన్ని ఇవ్వగలిగే ఏకైక రూపిణి సరస్వతి దేవి. అందుకే మనకు ఏమేమి కావాలి...మేధా కావాలి. ప్రజ్ఞా కావాలి, జ్ఞానం కావాలి. ఇవన్నీటిని ఎక్కడ ఎప్పుడు ఉపయోగించాలో అది తెలియాల్సిన తెలివి కావాలి.. కాబట్టి మనం అమ్మవారిని ఇవన్నీ కావాలని కోరుకోవాలని విద్యార్థులకు సూచించారు. మంచిగా చదవడమే కాకుండా తెలివి వృద్ధి కావాలని, తెలివితేటలుగా బ్రతకాలని, నా



తెలివితేటలతో ఈ సమాజానికి మేలు చేయాలని మనం కోరుకుంటూ అమ్మవారిని ప్రార్థించి చేసే పిల్లల పండగ ఈరోజు చాలా పెద్ద పండుగ అన్నారు.

ఎన్నెన్నో ఆధ్యాత్మిక పాటలు రచించిన జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారన్నారు. ప్రముఖ తెలుగు కవి, సినీ గేయ రచయిత, తెలుగు అధికార భాషా సంఘం మాజీ సభ్యుడు, పేరడీల పాటలు రాయడంలో ప్రసిద్ధుడు అయిన జొన్నవిత్తుల

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సభలో సరస్వతి స్వరూపాలుగా కూర్చుని ఇప్పటికిప్పుడు సద్గురువు శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు మంత్రాన్ని ఉపదేశిస్తే వెంటనే దానిని గ్రహించి 108 సార్లకు పైగా ఆ మంత్రాన్ని మీరు మళ్ళీ తిరిగి పునఃశ్చరణ చేసి ఆ సరస్వతీ స్వరూపంగా ఈ సభను ఒక్కసారిగా మార్చివేసిన మీ భక్తికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. సరస్వతీ నామాలలో వేద విద్య కూడా సరస్వతి స్వరూపమే అని అన్నారు. సరస్వతి పూజ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ప్రసాదాన్ని అందించారు.

ఘనంగా అక్షరాభ్యాసం

శ్రీ పీఠంలోని ఐశ్వర్యాంబిక ఆలయ ప్రాంగణంలో బుధవారం అక్షరాభ్యాసం కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు అక్షరాభ్యాసం నిర్వహించారు. స్వయంగా ఐశ్వర్యాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# నల్లజర్ల గ్రామంలోని శ్రీ వెంకట సత్య రైస్ అండ్ ఫ్లోర్ మిల్లు తనిఖీలు చేపట్టిన.... రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

### భారీ స్థాయిలో అక్రమ రవాణాకు నిలువ ఉంచిన పిడిఎఫ్ బియ్యం.

ప్రజా భూమి నల్లజర్ల

కొవ్వూరు మండలం, కాపవరం గ్రామంలో రైతు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం విజయవాడ వెళుతూ మార్గ మధ్యంలో నల్లజర్ల లోని శ్రీ వెంకట సత్య రైస్ మిల్లును రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీ చేశారు. మూసి ఉన్న గోడౌన్ లో భారీ ఎత్తున రేషన్ బియ్యం నిలువ ఉన్నట్లు కనుగొన్న మంత్రి కనుగొన్నారు.బియ్యం సంచులపై విదేశీ కంపెనీల పేర్లు ఉన్నట్లు గుర్తించారు.




టార్చిలైట్ వెలుగులో స్టాక్ ను పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్ అక్రమ రవాణా కోసం విదేశాలకు సరఫరా చేసేందుకు వీటిని ఇక్కడ నిలవ చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

ప్రజాభూమి



# శారీరక దృఢత్వానికి జిమ్ ఎంతో అవసరం

## వైసీపీ మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి మాధవరం గ్రామ సమీపాన ప్రతి మనిషికి శారీరక దృఢత్వానికి ఆరోగ్య పరంగా ఉండేందుకు జిమ్ ఏర్పాటు చేశామని వైసీపీ మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి బుధవారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిమ్ కోచింగ్ తీసుకునేందుకు విద్యార్థులు విద్యార్థినిలు జిల్లా కేంద్రం కు పోతున్న విషయాన్ని గమనించి మన మండల పరిధిలో నూతనంగా జిమ్ ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు విద్యార్థులు వివిధ ఉద్యోగరీత్యా అర్హులు కావడానికి శారీరిక దృఢత్వానికి జిమ్ ఎక్ససైజ్ ఎంతో అవసరమని సిద్ధవటం ఒంటిమిట్ట నందలూరు మండలాలు చెందిన యువతీ యువకులు మరియు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాశం చేసుకోవాలని ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 10 వరకు అందుబాటులో ఉంటుందని రాత్రి వేళలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

## 11బెటాలియన్ ఇంచార్జ్ కమాండెడ్ డి నాగేశ్వరప్ప

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ పటాలయంలో బుధవారం మహిళా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పోలీస్ పటాలయం ఇంచార్జ్ కమాండెంట్ డి నాగేశ్వరప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు పటాలయంలో పోలీస్ కుటుంబాల అమరులైన ఫ్యామిలీల యొక్క సమస్యలను పరిష్కారం చేయడానికి వివరాలు అడిగి తెలుసుకున్నారు అమరవీరుల త్యాగాలు మరువలేని విషయమని వారి యొక్క కుటుంబ సమస్యల పరిష్కారమే మహిళా దర్బార్ పరిష్కార వేదికగా అమలు చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆర్ విల్సన్, ఎస్ డి ప్రసాద్, మహిళ వైద్యాధికారి దివ్య రాణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా వాసవి మాతా బిందెసేవ

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లెలోని 119 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించే దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం మూలా నక్షత్రం పురస్కరించుకుని శ్రీ వాసవి మాత అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారని అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి వేదమంత్రాలతో అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం వాసవి మాతా బిందెసేవ ఉత్సవంలో భాగంగా ఆర్యవైశ్య యువత, ఆర్యవైశ్య పెద్దలు ఉపవాసం పూని, అమ్మవారిశాల నుండి బయలుదేరి శివాలయంలో అమ్మవారిని అలంకరించుకుని వాసవి మాత బిందెలోని జలంతో బయలుదేరి గ్రామ వీధులలో ఉత్సవం నిర్వహించగా ఆర్యవైశ్యుల కుటుంబీకులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. రాత్రి ఆలయంలో వాసవి మాతకు సరస్వతి అలంకరణ చేయగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వినియోగం జరిగిందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య యువత ఈ కార్యక్రమాలలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్యమహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ డిమాండ్

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెడ్డి సామాజికవర్గం సంక్షే మం కోసం రెడ్డి కార్పొరేషను చైర్మన్ ను నియమిం చి నిధులు కేటాయించాలని రెడ్డి కమ్యూనిటీ దెవ లప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షలకుపైగా ఉన్న రెడ్డి సామాజికవర్గంలో 80 శాతం మంది పేద, మధ్య తరగతి వారేనని చెప్పారు. రెడ్డి సామా జిక వర్గ నాయకులు తమ సమస్యలను,తమ డిమాండ్లను తెలియజేస్తూ వాటిలో ముఖ్యంగారెడ్డి రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు వ్యవసాయ పరికరాలు అందజేయాలని,స్వయం ఉపాధి సహకారంగాలలో చేయూత,ఒడ్లకు రక్షణ నిధి ఏర్పాటు చేయాలని,ప్రమాదవ శాత్తు రెడ్డి రైతు మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,విదేశీ విద్య వెళ్లే పేద మధ్యతరగతి రెడ్డి పిల్లలకు 20 లక్షలు రూపాయలు విదేశీ విద్య నిధి ఇవ్వాలని, అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ ఎలా అయితే హాస్టల్లో వసతి గృహాలు ఉన్నాయో రెడ్డి కార్పొరేషన్ ద్వారా రెడ్లకు కూడా రెడ్డి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ సి డి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీలత కాలవ నేషనల్ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి,రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉచిత న్యాయ సలహా సేవలు

ప్రజాభూమి, పులివెందుల



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అందరికీ అందుబాటులోకి ఉచిత న్యాయ సలహా అందుబా టులోకి తెచ్చింది అని అర్బన్ సీఐ జీవన్ గంగా నాథ్ బాబు అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పోస్టర్ ను సీఐ జీవన్ గంగానాథ్ బాబు,ఎస్ఐ నారాయణ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ ప్రతీ ఒక్కరికి న్యాయం పొందే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ద్వా రా ఉచిత న్యాయ సలహా పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను సంప్రదిం చా లన్నారు కావున జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అరటితో ఉత్పత్తుల తయారీ పై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలో ఆహార విజ్ఞాన శాస్త్ర,సాంకేతిక కళాశాల వారు అరటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం అంశం మీద ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త ఇంజనీర్ నజ్మా అరటి విలువ ఆధారిత ఉత్పత్తులు అంశం మీద సవివరంగా ప్రసంగించారు. పులివెందుల అరటి రకం (గ్రాండ్ నైన్) చిప్స్ తయారీకి అనుకూలమని అన్నారు. అరటి నుండి స్మూతీ, చిప్స్, అరటి తో మిల్లెట్ కేక్ తయారు చేయు విధానాలు గ్రామస్థులకు మెళుకువలు వివరించారు. కళాశాల విద్యార్థులు అరటి పండు మిల్క్ షేక్ స్వయంగా కార్యక్రమంలో చేసారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో అరటి మీద చేసిన విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో మూడవ సంవత్సర విద్యార్థిని పి. భవాని అరటి లో ఉన్న పోషక విలువలు,విలువ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు గురించి గ్రామస్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమ కరపత్రం శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త నజ్మా ,అధ్యాపకురాలు డాక్టర్ నివేదిత చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త ఇంజనీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ నివేదిత , డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్. వి. సుబ్బారెడ్డి పీ.డి డాక్టర్ రాజశేఖర్, గ్రామ రైతులు, గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బిందె సేవా కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణములో బుధవారం బిందె సేవా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘం, దసరా ఉత్సవ కమిటీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్- వనిత క్లబ్, ఆవోపా సలహా సంఘం, వాసవి ఫంక్షన్ హాల్ కమిటీ, ఆర్యవైశ్య వైకుంఠ సేవా కమిటీ, ఆలయ ప్రధాన అర్చకులు శంకర యోగి నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేటా దేవి శరన్నవ రాత్రుల కార్యక్రమంలో భాగంగా బిందె సేవా కార్యక్రమం నిర్వహించడం అనావయితీ. ఈ క్రమంలో బుధవారం యువకులు నియమ నిష్టల తో ఉపవాసం దీక్షలతో సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కార్యదర్శి పట్టాభి రామయ్య,వాసవి క్లబ్ అధ్యక్షు డు సగళ మహేంద్ర, ఆవోపా అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్ మిట్ట కరుణాకర్ మిట్ట శ్రీహరి మేడ హరి, వాసవి పంక్షన్ హాలు కమిటీ కార్యదర్శి కాంబోజి గంగాధర, మిట్ట రామ్మోహన్ రావు, మేడ సాయిబాబా, టీచర్ మేడ హరిచంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం,పెనుజూరు నాగ భూషణం, వాసవి క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నాగభూ షణం, మేడా రమణయ్య, వాసవి కాలనీ వినోద్ సోము తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల కలయిక అపురూపం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వంగా సాగింది పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1997 ,99 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం కదిరి రోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులైన ప్రిన్సిపల్ అంకిరెడ్డి, అధ్యాపకులైన కృష్ణయ్య , సుబ్బరాయుడు, నారాయణరెడ్డి ను పూలమాలవేసి దుశ్శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ అంకిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైనా కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. 25 సంవత్సరాల తర్వాత అప్పటి విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. గురు విద్యార్థులందరూ ఆనందంగా ఒకరికి ఒకరు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో శ్యాంసుందర్ నాయుడు సురేష్ రెడ్డి ప్రతాప్,సురేంద్ర ప్రసాద్ సూర్యనారాయణ రమేష్ సుధాకర్ తో పాటు నాగమణి ప్రమోద సునీత అమరావతి, ప్రశాంతి శకుంతల అరుణ దీప, తోపాటు పొరుగు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ లో ఘనంగా సరస్వతి పూజ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐ లో బుధవారం నాడు ఘనంగా సరస్వతీ దేవి పూజ నిర్వహించారు. ఐటిఐ లోని అన్ని ట్రేడులలో విద్యార్థులు పాల్గొని సరస్వతీ పూజ సందర్భంగా పరికరాలకు పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసాదరావు అన్ని ట్రేడులలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది ప్రభాకర్ నాయుడు, చంద్రశేఖర్, ఉత్తమారెడ్డి, వెంకట్ రెడ్డి, అమర్నాథరెడ్డి, నాగరాజు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో గాయపడిన బాధితులకు రూ.10వేల ఆర్థిక సహాయం ఇవ్వాలి

## పౌరసంక్షేమ సంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కర్నూలు నగరంలో వీధికుక్కల దాడిలో గాయపడ్డ 36 మంది బాధితులకు కర్నూలు నగర పాలక సంస్థ ఆర్థిక నిధుల నుండి రాష్ట్ర పరిశ్రమల వాణిజ్య ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జె భరత్ ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల వంతు న వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేశార ని అదే రీతిగా కాకినాడ సురేష్ నగర్ ఉద్యానం లో వీధి కుక్కల దాడి లో గాయపడిన మహిళ కు బాలునికి నగర పాల క సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించాల ని పౌర సంక్షేమ సంఘం కోరింది. కాకినాడ నగ రంలో వీధి కుక్కలకు గతంలో సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థకు బకాయిలు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతి వీధిలోనూ 10 నుండి ప్రతిడివిజన్ లోనూ 200కు తగ్గకుం డా నగర వ్యాప్తంగా 10 వేల వీధి కుక్కలు సంచ రిస్తున్న దుస్థితి వుంద న్నారు. పరిసర గ్రామా ల నుండి కుక్కలను బంధించి కాకినాడ పార్కుల వద్ద వదిలేస్తు న్న తంతు వలన కుక్కల బెడద ఎక్కువ య్యిందన్నారు. కుక్క కాటు వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్న వ్యవహారమని ఆరు నెలల పాటు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవ సరం వుందన్నారు. వీధి కుక్కల బెడదను అరికట్టే చర్యలు తీసుకోవాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. గ్లకోమా క్యాటరాక్ట్ కారణంగా కళ్ళు కనిపించని 5శాతంవీధి కుక్కలు వున్నా యన్నారు. వీటికి చెన్నై లో తప్ప వైద్యం అందిం చే ఏర్పాటు లేక పోవ డం వలన సమస్య తీవ్రంగా వుందన్నారు. కలెక్టర్ గ్రీవెన్స్ లో గత సోమవారం వలసపాక ల మాజీ ఉపసర్పంచ్ సలాది శ్రీనివాసబాబు ఇదే అంశంపై పిర్యాదు దాఖలు చేశారని పేర్కొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో వాసవి దేవి భక్తులకు దర్శనం



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మెయిన్ బజార్ అమ్మవారి శాలలో శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనం ముందుగా ఉదయం మూల నక్షత్రంలో బింద సేవా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలు వినియోగం జరిగింది అనంతరం అమ్మవారికి అర్చకులు ఏలేశ్వరం గురుస్వామిపంచామృతాలతో అభిషేకం సహస్రనా మార్చన కుంకుమార్చన నవదీపమంగళ హారతులు పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు కనులారా తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త సోమిశెట్టి మనోహర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు బిందు సేవా కార్యక్రమంలో యువకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తుమ్మలకుంట ఈశ్వరయ్య, పెండ్యాల కిరణ్, హరి, లోకేష్ ప్రణయ్, మదన్, దినేష్, రవి, ఉపేంద్ర, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వనరుల అభివృద్ధి సమావేశం



ప్రజాభూమి, వేంపల్లె

కమలాపురం పట్టణంలో సెప్టెంబర్ 9న వెలుగు కార్యాలయం నందు మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమావేశ సమితి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 26 మంది గ్రామ ప్రతినిధులు హాజరవ్వడం జరిగింది. కొండలలో, గుట్టలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా పనులు గుర్తించి వాటిని అభివృద్ధి చేసి గ్రామస్తులకు జీవనోపాధి కల్పించాలని ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ సిబ్బంది క్లస్టర్ కోఆర్డినేటర్ లావణ్య పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం టి.గంగాధర్ మాట్లాడుతూ ఉమ్మడి వనరులను అందరం కలిసి కాపాడుకొని అభివృద్ధి చేసుకుంటే గ్రామస్తులందరికీ జీవనోపాధి కలుగుతుందని చెప్పడం జరిగింది. పచ్చదనం పెంచుకోవడం వల్ల జల వనరులు పెరిగి పాడి పంటలు అభివృద్ధి జరుగుతుందని జీవజాతులకు కావలసిన పచ్చని వాతావరణం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జమ్మ, ఓబయ్య, కుమార్ బాబు, రవిచంద్ర కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సరస్వతి అలంకారంలో గ్రామదేవత అంకాలమ్మ తల్లి

ప్రజాభూమి పులివెందుల టౌన్



గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం శ్రీ అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అలంకారాలు చేశారు. అనంతరం శ్రీ దుర్గా హెూమాన్ని నిర్వహించారు. బ్రహ్మశ్రీ కాశీభట్ల గోపీనాథ్ శర్మ పర్యవేక్షణలో వేద విద్యా ప్రవీణ సతీష్ శ్రీకాంత్ శాస్త్రి ఇలా ఆధ్వర్యంలో ఈ హెూమాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ స్థానికమ్ అర్చకం వరదాచార్యులు నేతృత్వంలో అమ్మవారికి అలంకరీకరణ చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు. సాయంత్రం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా బండి మల్లారెడ్డి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్ర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటరమణ ఆలయ ప్రధాన అర్చకులు రోళ్ళ సురేష్ బాబు, చంద్రశేఖర్స్వామి, బొట్టు బాలుడు, బలిజ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీపతి బాలుడు, మాజీ అధ్యక్షులు యార్వ వెంకటసుబ్బయ్య, కదిరి గంగాధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చిన్నకోట్ల రాజా బోలికొండ వరలక్ష్మి, కత్తి సుశీలమ్మ, చింతకుంట అంజలి, దిండుకోరి నాగభూషణం , కాకి రాముడు ,షేక్ మున్న, ఆర్టీసీ రాయుడు,ఆలయ కార్యవర్గ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం షాపుల దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాభూమి, పులివెందుల



ప్రభుత్వం ఈ నెల 11 వరకు మద్యం షాపుల దరఖా స్తుల గడువు పెంచిందని,ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో పులివెం దుల అర్బన్ 6, రూరల్ 1, వేంపల్లి 5,లింగాల 2, చక్రాయాపేట 1, వేముల 1 మద్యం దుకాణాల కు గాను ఇప్పటికి 270 దరఖాస్తులు వచ్చాయని, ఇంకా దరఖాస్తు చేసుకునేందుకు 11వ తేదీ రాత్రి 7 గంటల వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకునే వారు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు.

ప్రజాభూమి



## సరస్వతి దేవి అలంకారంలో శ్రీ విజయ చౌడేశ్వరి దేవి





ప్రజాభూమి, తాడిపత్రి

పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు వాటర్ ట్యాంక్ పక్కన దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విజయ చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం శ్రీ విజయ చౌడేశ్వరి దేవి చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం విజయ చౌడేశ్వరి దేవికి అభిషేకం అనంతరం శ్రీ సరస్వతి దేవి హెూమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మూలా నక్షత్రము రోజున మనమందరం అమ్మవారిని శ్వేత పద్మాన్ని అధిష్టించి, వీణ, కమండలం, అక్షరమాలను ధరించి, అభయ ముద్రతో విరాజిల్లే శ్రీ సరస్వతీ దేవిని హృదయంలో ముద్రించుకుని ఆ దేవిని పూజించుకుందామని అర్చకులు భక్తులకు తెలిపారు. ఈ దేవికి ఉన్న అనేక నామాలలో శ్రీ శారదా దేవి అతి విశిష్టమైనదని, తల్లితండ్రులు తమ పిల్లల చేత విద్యాబుద్ధులకై సరస్వతీ పూజ తప్పక చేయిస్తారని అర్చకులు తెలిపారు. కొంతమంది తమ పిల్లలకు అక్షరాభ్యాసం కూడా చేస్తారని, ఇదే రోజున దేవీ నవరాత్రులలో చివరి మూడు రాత్రులుచేసే త్రిరాత్రవ్రతం ఈ రోజే ఆరంభిస్తారని అర్చకులు భక్తులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి నాయకులు, భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా తపాలా వారోత్సవాలు

ప్రజాభూమి,హిందూపురం టౌన్




హిందూపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో తపాలా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఫిట్ పోస్ట్ ఫిట్ ఇండియా అనే నినాదంతో తపాలా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అదనపు తపాలా సూపరింటెండెంట్ మల్లికార్జున తెలిపారు.ఈ నెల 11వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి ఉద్యోగి శారీగంగా బాగా దృఢంగా ఉన్నప్పుడే తమ యొక్క ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పోస్టు మాస్టర్ మార్కండేయ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు తప్పకుండా వ్యాయామం,నడక యోగా చేసి శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉండాలన్నారు. అలా ఉన్నప్పుడే తమకు కేటాయించిన పనిని సరైన సమయంలో సరిగా నిర్వహించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తపాలా కార్యాలయ, డివిజన్ కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అలంకారంలో దుర్గాదేవి

### సరస్వతి దేవి జన్మదిన సందర్భంగా పలకలు పంపిణీ

### చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి, లేపాక్షి





శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గాదేవి భక్తులకు సరస్వతి దేవి గా దర్శనవిచ్చింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మూలా నక్షత్రం సరస్వతి దేవి పుట్టిన సందర్భంగా వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ పలువురు చిన్నారులకు పలక, బలపాలను అందజేశారు. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీనరసింహ శర్మ ,శ్రీనివాస్ కుమారులు వీరభద్ర స్వామి, దుర్గాదేవి లకు అభిషేకార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవిని సరస్వతి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాములతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు... బెదిరింపులకు భయపడకండి....

### - అందరికీ పార్టీ అండగా ఉంటుంది

### - వైయస్ జగన్ కలిసిన కౌన్సిలర్లు, నేతలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



స్థానిక సంస్థల్లో బలాన్ని చాటంకోవడానికి ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులను టిడిపి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రలోభాలకు గురి చేసినా, బెదిరింపులకు పాల్పడినా ఎవరు భయపడకూడదని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కౌన్సిలర్లకు సూచించారు. హిందూపురం పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో సహా పలువురు కౌన్సిలర్లు టిడిపిలోకి చేరారు. ఆ చేరిన వారిలో నలుగురు కౌన్సిలర్లు రెండు రోజుల క్రితం వైసిపి నాయకులు వేణు రెడ్డి సమక్షంలో తిరిగి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కౌన్సిలర్లు, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్, హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక, వేణు రెడ్డిలు బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తప్పు తెలుసుకుని మళ్లీ పార్టీలోకి రావడంతో వారందరిని జగన్ అభినందించారు. అదేవిధంగా పురపాలక సంఘంలో జరిగిన పరిమాణాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టిడిపి నాయకులు కొంతమందిని ప్రలోభాలకు గురిచేసి, మరి కొంత మందిని బెదిరింపులకు పాల్పడి పార్టీలో చేర్చుకున్నారని కౌన్సిలర్లు జగన్ కు వివరించిన్నట్లు తెలిపారు. ఇకపై తాము ఎటువంటి ప్రలోభాలకు, బెదిరింపులకు తలొగ్గేద్ది లేదని, క్రమశిక్షణతో పార్టీలోనే కొనసాగుతామని జగన్ కు తెలిపినట్లు వివరించారు. అన్ని విషయాలను విన్న జగన్ మోహన్ రెడ్డి ఏ ఒక్కరు కూడా భయపడకుండా పార్టీలో పని చేయాలన్నారు. సమావేశాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడడంతో పాటు, ప్రజల తరపున పోరాటాలు సైతం చేయాలని సూచించినట్లు తెలిపారు. త్వరలో మున్సిపల్ చైర్ పర్సన్ కోసం ఎన్నికలు జరుగుతాయని, పార్టీ నిర్ణయించిన వారికి మద్దతుగా నిలవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున, పరశురాం, రహమత్ బి, మణి, వైసీపీ నాయకులు మహేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మహమ్మద్ ప్రవక్తపై విద్వేష పూరిత ప్రసంగం చేసిన యతి నరసింహా నంద సరస్వతిపై కేసు నమోదు చేయండి

### ముస్లిం మైనారిటీల సంఘాల వినతి

ప్రజాభూమి,తాడిపత్రి:



మహమ్మద్ ప్రవక్తపై విద్వేష పూరిత ప్రసంగం చేసిన యతి నరసింహా నంద సరస్వతిపై కేసు నమోదు చేయాలని ముస్లిం మైనారిటీ సంఘ సభ్యులు బుధవారం పట్టణ సీఐ సాయి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఖాజీ సయ్యద్ హాయత్ బాషా ఖాద్రి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని దాస్నాదేవి ఆలయ ఆధిపతి, హిందూ పూజారి యతి నరసింహా నంద సరస్వతి మహమ్మద్‌ప్రవక్త పై విద్వేషపూరిత ప్రసంగం చేశారని, దాన్ని భారత్ దేశంలోని ముస్లిం సమాజం ఖండిస్తుందనన్నారు. అత్యంత అవమానకరంగా,విద్వేష పూరిత ప్రసంగం చేసినందుకు యతి నరసింహా నంద సరస్వతిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేశ వ్యాప్తంగా ముస్లిం మైనారిటీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. ప్రవక్త మహహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అసహ్యకరమైన ప్రకటన చేసిన యతి నరసింహా నంద సరస్వతిపై క్రిమినల్ కేసును నమోదుచేసి, ఐ.టి చట్టం సెక్షన్ల క్రింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. భారతదేశంలోని పలుపోలీస్ స్టేషన్లలోయతి నరసింహా నంద సరస్వతిపై ఫిర్యాదులు నమోదు అయ్యాయని తెలిపారు. సెప్టెంబరు 29న గజియాబాద్ లోని లోహియా నగర్ లోని హిందీ భవన్ లో జరిగిన బహిరంగసభలోయతి నరసింహా నంద సరస్వతి మాట్లాడుతూ దసరా సందర్భముగా రావణాసురుడి దిష్టిబొమ్మలను దహనంచేసే బదులు, మహమ్మద్ ప్రవక్త దిష్టిబొమ్మలను దహనం చేయాలని అన్నారని, ఈ వీడియోసోషల్ మీడియా లో వైరల్‌గా మారిందన్నారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనారిటీ సంఘాలన్ని భగ్గుమంటు న్నాయని తెలిపారు. భారతదేశమంటే భిన్నత్వ ములో ఏకత్వమని, భారత దేశంలో హిందూ, ముస్లింలు కలిసి,మెలిసి వుంటున్నారని తెలిపారు. యతి నరసింహా నంద సరస్వతి వ్యాఖ్యలతో హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలకు కారణమవుతాయని ముస్లిం మత పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.యతి నరసింహా నంద సరస్వతిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అక్టోబరు 3న జామియత్‌ఉలామా–ఇ–హింద్ అధ్యక్షుడు మౌలానా మహమూద్ మదానీ కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారని తెలిపారు. దేశవ్యాప్తంగానిరసనలు ఊపందు కోవడంతో, ఉత్తరప్రదేశ్ పోలీసులు యతి నరసింహా నంద సరస్వతి పై అక్టోబర్ 4న భారతీయ న్యాయ సంహిత లోనిసెక్షన్ 299 మత భావాలను రెచ్చగొట్టేలా, ఉద్దేశ్యపూర్వకమైన, హానికరమైన చర్యల క్రింద, 302 సెక్షన్ ఒకరిమతపరమైన భావాలను దెబ్బతీయడం క్రింద, సెక్షన్ 197 జాతీయ సమైక్యతకు హాని కలిగించేచర్యల క్రింద పలు సెక్షన్లపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయబడ్డాయని తెలిపారు. యతి నరసింహా నంద సరస్వతి ముస్లింలకు వ్యతిరేకంగా, రెచ్చగొట్టే ప్రసంగాలుచేసినందుకు అతనిపై పలుకేసులు నమోదు అయ్యాయని తెలిపారు.

యతి నరసింహా నంద సరస్వతి బెయిల్ రద్దు చేయాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. ద్వేషపూరితప్రసంగాలు చేసినందుకుగాను యతి నరసింహా నంద సరస్వతిని ఇప్పటికే అరెస్టుచేశారని, ఇకపై అలాంటి చెత్తమాటలు మాట్లాడకూడదన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోవడాన్ని ఆయన విమర్శించారు. ఈ వివాదాస్పద వాఖ్యల తర్వాత దేశ వ్యాప్తంగా ముస్లింలు యాభైకి పైగా పోలీస్ స్టేషన్లలో పలు కేసులను నమోదు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో తాడిపత్రి పట్టణ ముస్లిం మైనారిటీ సంఘ సభ్యులు హారిఫ్, ముస్తాక్, మహమ్మద్ జాకీర్, అద్వకేట్ షాహుల్, రఫీ, జాకీర్, అబ్దుల్లా పాల్గొన్నారు.

## లేపాక్షికి పర్యాటకులను పెంచడమే పర్యాటక శాఖ ధ్యేయం

### లేపాక్షి ఆలయ అభివృద్ధిపై కలెక్టర్ చేతన్ ప్రత్యేక దృష్టి.

### జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు.

ప్రజా భూమి, లేపాక్షి



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయానికి పర్యాటకులను పెంచడమే టూరిజం శాఖ ప్రధాన ధ్యేయమని జిల్లా టూరిజం శాఖ అధికారి జయ కుమార్ బాబు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన లేపాక్షి లోని హరిత అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పర్యాటక కేంద్రమైన లేపాక్షి కి పర్యాటకులు మరింత సందడి చేసే విధంగా వివిధ కార్యక్రమాల రూపకల్పనకు కలెక్టర్ చేతన్ ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. ఇకపై ప్రతి పండుగ రోజు లేపాక్షి ఆలయ ప్రాంగణంలో పర్యాటకులను ఆకర్షించే విధంగా వివిధ సాంప్రదాయ కళలను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే గురు ,శుక్రవారాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అందులో సాంప్రదాయం నృత్యాలు, తోలుబొమ్మలాట ,సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా శివరాత్రి ఉత్సవాల్లో కూడా జాగారం రోజున సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమాల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. వీరభద్రాలయానికి పర్యాటకులు వస్తే వారి నుండి ప్రత్యక్షంగా, పరోక్షంగా పలు కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు వీలుందని కలెక్టర్ అభిప్రాయ పడినట్లు డిటీఓ తెలిపారు. అదేవిధంగా హరిత రెస్టారెంట్ ను అభివృద్ధి పరేంచేందుకు నిధుల విడుదల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. త్వరలోనే పర్యాటకశాఖ భవన నిర్మాణపు పనులను ప్రారంభిస్తామన్నారు. గురు, శుక్రవారాల్లో నిర్వహించే కార్యక్రమాలను పర్యాయలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ సహాయకులు కిరణ్, మేనేజర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంస

### భారతదేశం యోగభూమి - సీఐ శ్యామ్ రావు, ఎంఈఓ రమణప్ప

ప్రజాభూమి, ముదిగుబ్బ



ప్రపంచంలోనే మన భారతదేశం యోగాభూమిగా పిలవబడుతుందని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, అందం, ఆయుస్సు, ఏకాగ్రత సాధ్యమవుతుందని అలాంటి విద్యలో జాతీయస్థాయికి ఎంపికైన స్థానిక శాంతిఆనంద పాఠశాల విద్యార్థులను ముదిగుబ్బ సిఐ శ్యామ్ రావు, ఎంఈఓ రమణప్ప ప్రశంసించారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల్లో రాష్ట్రస్థాయికి ఎంపికై పాల్గొన్నవారిని బుధవారం సీఐ, ఎంఈఓ తోపాటు మండల ప్రముఖులు ప్రశంసిస్తూ జాతీయస్థాయికి ఎంపికైన ఏడవ తరగతి విద్యార్థులు కే.అఖిల్, కార్తికేయలను అభినందిస్తూ పాఠశాల యోగాగురువు బొగ్గు ప్రభావతి మరిన్ని పాఠశాలల విద్యార్థులకు యోగాశిక్షణ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఈసందర్భంగా వక్తలు, యోగాగురువు యోగాలోని ఆసనాలు వాటితో మనిషికి కలిగే ప్రయోజనాలు ప్రాముఖ్యత గూర్చి వివరించారు. మన చేతివేళ్ళు ఐదు ఐదుతత్వాలను ప్రతిభయంభిస్తాయని, మనిషిలో ప్రతినాడి వేళ్ళ చివర నాడులతో అనుసంధానాలు కలిగి ఉంటాయని వేళ్లతో పలురకాల ముద్ర ఆసనాలు ఉన్నాయని వాటితో ఎన్నోరకాల ఫలితాలు పొందవచ్చుని కేవలం జబ్బులు తగ్గించడానికేగాక మానసిక ప్రశాంతత సాధించవచ్చు అన్నారు. మరికొన్ని రకాల ఆసనాలతో మందులతో పనిలేకుండా శ్వాస సంబంధిత వ్యాధులనుండి బయటపడవచ్చుని, రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చుని విద్యార్థులకు వక్తలు తెలియపరిచారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా కరాలనృత్యం చేస్తున్నవేళ భారతదేశంలో యోగాలోని మెలుకువలు పాటించడం ద్వారా శ్వాసకోశ సంబంధిత వ్యాధులనుండి బయటపడ్డ విషయం గుర్తుచేస్తూ అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో మన ప్రధాని మోదీ ప్రపంచం ప్రపంచవ్యాప్తంగా యోగాను గుర్తించాలని కోరడం జరిగిందని వివరిస్తూ ప్రతిఒక్కరూ విద్యార్థి దశనుండే యోగ నేర్చుకొని పాటించాలని సూచించారు. అనంతరం రాష్ట్రంలో రెండవ స్థానంలో గెలుపొంది త్వరలో జాతీయస్థాయిలో పాల్గొనబోయే విద్యార్థులు కార్తికేయ, అఖిల్ జాతీయస్థాయిలోనూ రాణించి చదివిన పాఠశాల, స్వంతఊరుకి, తల్లిదండ్రులకు, గురువులకు సార్థకత సాధించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో మూడో స్థానం దక్కించుకున్న ప్రభావతిని అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో పాల్గొన్న సురేంద్ర మహిధర్ షాకీర్ ఎం కార్తికేయ తేజస్విని మేఘనాను ప్రశంసించి అభినందించారు. ఈకార్యక్రమంలో శాంతిఆనంద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు తుమ్మల చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొగ్గురాజశేఖర్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ శిబిరాలు

ప్రజాభూమి, అనంతపురము

తపాలా వారోత్సవాల సందర్భంగా ఈ నెల 10వ తేదీన (గురువారం) అంత్యోదయ దివస్ రోజును పురస్కరించుకొని ఆధార్ శిబిరాలు నిర్వహిస్తునట్లు తపాలా శాఖ ఎస్పీ గుంపస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆధార్ శిబిరాలను అనంతపురం పోస్టల్ డివిజన్ పరిధిలో అనంత టౌన్షిప్, బాలాజి విల్లాస్, కడవకల్లు గ్రామంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాన్షీరాంకు ఘన నివాళి



ప్రజాభూమి,హిందూపురం టౌన్

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. హిందూపురం నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిఎస్పీ పార్టీ కార్యాలయంలో కాన్షీరాం 18 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బిఎస్పీ ని 1984 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన స్థాపించి దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి ని చేసిన ఘనత కాన్షీరాంకే దక్కుతుందన్నారు. బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతం మహనీయుల ఆశయాలతో నిర్మితమైనదని, వారి ఆశయ సాధనకు పనిచేసే ఏకైక పార్టీ బిఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి ఈశ్వరయ్య, ఎమ్మెల్ నారాయణ, స్టూడియో గంగాధర్, హుస్సేన్ ఖాన్,బాబు రామాంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సూచించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోండి అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవడం ద్వారా కరెంటు బిల్లులను ఆదా చేసుకోవచ్చున్నారు. ఈ పథకం కింద అన్ని జాతీయ బ్యాంకులు 80 శాతం రుణాలను 7 % వడ్డీతో అందించడం జరుగుతుందన్నారు. కరెంట్ బిల్లుల నుంచి ఉపశమనం పొందేందుకు సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవాలని, ఈ విషయంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ డిఈ రామకృష్ణ, ఏఈ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ఆధార్ సేవలు -నేడు ప్రికాట్ బి మిల్లు వద్ద ఏర్పాటు

ప్రజాభూమి,హిందూపురం టౌన్

ప్రజలు ఉన్న వద్దే ఆధార్ సేవలు అందించాలన్న ఉద్దేశంతో తపాలా శాఖ చర్యలు తీసుకున్నట్లు స్థానిక అదనపు తపాలా సూపరింటెండెంట్ మల్లికార్జున, పోస్ట్ మాస్టర్ మార్కండేయ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పరిగి మండల పరిధిలోని గొరవనహల్లి ప్రీ కాట్ మిల్లు వద్ద ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిల్లులో పనిచేసే కార్మికులు ఉద్యోగులు, చుట్టుపక్కల నివసించే ప్రజలు తమ ఆధార్ కార్డులో తప్పులు ఉన్న,కొత్త ఆధార్ కార్డు చేసుకోవాలన్న, ఫోన్ నెంబర్ మార్చాలన్న, అడ్రస్ మార్చాలన్న తగిన ఆధారాలు తీసుకొచ్చి ఆధార్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677